వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం16, అక్టోబర్, 2022 16 పేజీలు



## వరంగల్‌లో ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయం



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

16లో..

# ఇక్కడిది మామూలే

## ఆర్టీవో కార్యాలయంలో బహిరంగ వసూళ్ళు








- పైసలు ముడితేనే పనులు ముందుకు
- ప్రైవేటు వ్యక్తులు... సిబ్బందితో వసూళ్ళుచేస్తున్న ఉన్నతాధికారులు
- డీటీసీ కార్యాలయమే అడ్డా
- కంచె చేను మేస్తున్న వైనం

ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్:
చేసేదే అక్రమమైనప్పుడు చాటేందుకు అనుకున్నారేమో బహిరంగంగానే లంచాలు పుచ్చుకుంటున్నారు దిగ్రేట్ రవాణా శాఖ సిబ్బంది. నవ్విపోదురుగాక మాకేటి సిగ్గు అన్న రీతిలో నిత్యం ఇదే స్థాయిలో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఇంత బహిరంగంగా కౌంటర్ తెరిచిన సిబ్బందిపై అధికారులు చర్యలు తీసుకుంటారని ఎవరైనా భావిస్తే తప్పులో కాలేసినట్లే. సీసీ కెమెరాల సాక్షిగా అధికారుల కనుసన్నల్లోనే యధేచ్ఛగా సాగుతున్న భాగోతమిది. శనివారం వరంగల్ రవాణాశాఖ కార్యాలయానికి వెళ్లిన ప్రభాతవార్తకు ఇటువంటి దృశ్యాలు అనేకం కనిపించాయి. ఓ అధికారి టేబుల్ వద్ద కూడా ఇటువంటి సిత్రాలు కనిపించటం గమనార్హం. రవాణాశాఖ కార్యాలయంలో ఇదో మచ్చుతునక మాత్రమే. మనోళ్లు చీకటి దందాల జాబితా చాంతాడును మించిపోతుండటం ఉన్నతాధికారుల ఉదాసీనతకు నిలువుటద్దమవుతోంది.



2 లో..

## అవినీతికి పాల్పడిన బల్దియా అధికారులు

# కటకటాల పాలు

**అవినీతిని బట్టబయలు చేసిన అవినీతి నిరోధక శాఖ అధికారులు**

**ఆర్ఐ రబ్బాని, బిల్ కలెక్టర్ రంజిత్‌లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు**

పోచమ్మమైదాన్, ప్రభాతవార్త:
గ్రేటర్ వరంగల్ నగరం కాశిబుగ్గ సర్కిల్ బల్దియా కార్యాలయంలో ఇటీవల లంచం కోసం ప్రజలను పీడిస్తూ ఆర్ఐ రబ్బానీ, బిల్ కలెక్టర్ రంజిత్‌లను అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుబడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో



2లో..

## జలగలంచ వద్ద

# జరభద్రం....?

- జలగలంచ వద్ద ఢీకొన్న రెండు ఇసుక లారీలు
- నాలుగు గంటల పాటు ఇరువైపులా నిలిచిన వాహనాలు
- నుజ్జునుజ్జు అయిన లారీలు, ఇద్దరికి తీవ్రగాయాలు
- ఇసుక లారీల రద్దీతో ప్రయాణికులకు తప్పని అవస్థలు
- క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో వరంగల్ తరలింపు



2 లో..

## మానుకోట జిల్లా కేంద్రంలో

# పార్కింగ్ స్థలాలు ఎక్కడ?

- యజమానుల అత్యాశతో ఇబ్బందులు పడుతున్న సామాన్యులు
- ట్రాఫిక్ పోలీసులతో వాహనదారులకు తప్పని తిప్పలు
- నెలవారి ఆదాయంగా సొమ్ము చేసుకుంటున్న యజమానులు
- ట్రాఫిక్ ఇబ్బందులతో ఆందోళనకు దిగిన చిరు వ్యాపారులు



2 లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త:
ఒకప్పుడు మహబూబాబాద్ డివిజన్ కేంద్రం, ఇప్పుడు జిల్లా కేంద్రం ఏర్పడిన తర్వాత కూడా రోడ్ల విస్తరణ జరిగినప్పటికీ ఇరువైపుల పెద్ద పెద్ద భవనాలు నిర్మించుకొని వివిధ వ్యాపార సంస్థలకు అద్దెకు ఇచ్చిన యజమానులు పార్కింగ్ స్థలాలు ఎక్కడ అన్నది చూపించకుండా భవనాలలో నిర్మించిన ప్రతి గదిని అద్దెకి ఇచ్చి నెలవారిగా సొమ్ము చేసుకుంటున్నారు. భవనాన్ని అద్దెకు తీసుకునే సమయంలో కిరాయిదారులు పార్కింగ్ స్థలం ఉన్నదా లేదా అని అడుగుతారో లేదో ఏమో గాని భవన యజమాని నుండి వెంటనే కిరాయికి తీసుకుంటారు.

## కొందరు ప్రజాప్రతినిధులు

# భయపెడుతున్నారు



16 లో..

గుట్ట మాయం వార్తా కథనంపై స్పందించిన అధికారులు

# ఇక్కడిది మామూలే

(మొదటి పేజీ తరువాయి..)

ఆర్టీవో కార్యాలయంలో బహిరంగ వసూళ్ల దందా హవా నడుస్తుంది. పైసలు ఇస్తేనే పనులు సాగుతాయన్న విమర్శలు నిత్యకృత్యం అవుతుంది. ఇటీవల టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు జరిగినిప్పటికి వ్యవస్థలో మార్పులు రావడం లేదు. వరంగల్ జిల్లా ఆర్టీవో కార్యాలయంలో పనులు కావాలంటే పైసలు అందించాల్సిందే. వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేయాలంటే డబ్బులు ముట్టచెప్పాల్సిందే. డబ్బుల వసూళ్ల కోసం ఉన్నతాధికారులు తమకు అనుకూలంగా ఉండే సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నట్లు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రత్యేక ఏర్పాట్లు....

వాహనదారులు తమ పనుల కోసం కార్యాలయానికి వెళ్లి సొంతంగా పనులు చేసుకోవాలంటే నెలల తరబడి వేచి చూడాల్సి ఉంటుంది. ఏదో ఒక సాకుతో రోజుల తరబడి కార్యాలయం చుట్టు తిరుగుతున్నామని వాహనదారులు చెబుతున్నారు. కార్యాలయం బయట అధికారులు దళారులను ఏర్పాటు చేసుకొని వారితో వాసూళ్లకు పాల్పడుతున్నారు. మామూల్లు ఇచ్చే వారికి ప్రత్యేకంగా ధృవీకరణ పత్రంపై చుక్క మార్కును వేస్తున్నారు. మారుతున్న ధృవీకరణ పత్రాల పనులు క్షణంలో జరుగుతున్నాయి.

### కార్యాలయంలో దళారులదే హవా...

కార్యాలయంలో క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు దళారుల చేతుల్లోనే ఉంది. నగదు వసూళ్ల నుంచి కార్యాలయంలో పనులు చక్కన పెట్టే వరకు దళారులను ప్రత్యేక వెసులుబాటు అధికారులు ఏర్పాటు చేశారు. చుక్క ఉన్న ధృవీకరణ పత్రాలు నిబంధనలకు అనుకూలంగా లేకపోయినా పనులు చక్కబెడుతున్నారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు జారీ చేయడంలో ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా దాట వేస్తున్నారు. డ్రైవింగ్ రాకపోయినా నగదు చెల్లిస్తేనే లైసెన్స్ జారీ చేస్తున్నట్లు కొంత మంది వాహనదారులు చెప్పారు. నిజాయితీగా డ్రైవింగ్ చేస్తే కొర్రీలు చెపుతూ తిరస్కరిస్తున్నారు. అధికారులు లక్షల్లో ఆదాయం వస్తుండటంతో ఇష్టారాజ్యంగా దళారుల చేతివాటం చూపుతున్నారు.

### వసూళ్లకు అడ్డాగా ట్రాన్స్‌పోర్టు కమీషనర్ కార్యాలయం....

వరంగల్ జిల్లా రవాణా శాఖ డిప్యూటి టాన్స్‌పోర్టు కార్యాలయం దళారులకు అండగా మారింది. శనివారం రోజున డిప్యూటి ట్రాన్స్‌పోర్టు కమీషనర్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు బహిరంగంగా పైసలు వసూలు చేసి లెక్కపెట్టడం ప్రభాతవార్త నిఘా టీమ్‌కు చిక్కడం జరిగింది. డిప్యూటి తహసీల్దార్ కార్యాలయంలో అంతా బహిరంగంగా పైసలు వసూలు చేసి ఉన్నతాధికారులకు అప్పచెబుతున్నారని ఆయా శాఖ కార్యాలయ సిబ్బంది వెలిబుచ్చుకుంటున్నారు. ఒక వేళ పైసలు వసూలు చేయనట్లయితే చర్యలు తప్పవంటూ ఆ ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేస్తానని కొంత మంది ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు వారి యొక్క గోడును వెలిబుచ్చుకున్నారు.

## అవినీతికి పాల్పడిన బల్దియా అధికారులు

# కటకటాల పాలు



(మొదటి పేజీ తరువాయి..)

శనివారం వారిద్దరిని విధుల నుంచి సస్పెండ్ చేయడంతో పాటు కోర్టు ఈ నెల 27వరకు జ్యుడీషియల్ రిమాండ్‌తో ఇద్దరిని చంచల్ గూడ కారాగారానికి తరలించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఎప్పటికైనా అవినీతి పైన నీతి గెలుస్తూనే ఉంటుందని ప్రజలను పీడించే అధికారులకు ఓ గుణపాఠంగా న్యాయస్థానం ఇచ్చిన తీర్పు అవినీతి అధికారులకు కనువిప్పుగా మారాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మానుకోట జిల్లా కేంద్రంలో పార్కింగ్ స్థలాలు ఎక్కడ?



(మొదటి పేజీ తరువాయి..)

ఇలాంటి క్రమంలోనే వివిధ వ్యాపార సంస్థలకు వచ్చే లబ్ధిదారులు వాహనాలు నిలపాలంటే పార్కింగ్ లేక రోడ్డుకు ఇరువైపుల నిలుపుదల చేయడంతో పోలీసు అధికారులు వచ్చి రోడ్డు పైన వాహనాలు నిలుపుదల చేశారనే కారణంతో జరిమానాలు విధిస్తారు. దీంతో వదలకుండా మున్సిపల్ అధికారులు కూడా వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. వ్యాపార సంస్థలకు రోడ్డుకు ఇరువైపుల భవనాలు నిర్మించే సమయంలో అన్ని వసతులు కల్పించిన తర్వాతనే మున్సిపల్ అధికారులు భవన యజమానులకు అనుమతులు ఇవ్వాలి. అలా కాకుండా ఆ సమయంలో నిద్రమత్తులో ఉంటారేమో గాని వెంటనే ఏమి చూడకుండా అనుమతులు ఇవ్వడంతో భవన యజమానులు పెద్ద పెద్ద భవనాలు నిర్మించుకొని వ్యాపార రంగ సంస్థలకు అద్దెకు ఇచ్చుకుంటారు. దీంతో సామాన్య ప్రజలతో పాటు వాహనదారులు పడే కష్టం అంతా ఇంతా కాదు. పార్కింగ్ స్థలం లేక వ్యాపార సంస్థ కార్యాలయం ముందు వాహనాలు నిలుపుదల చేస్తే పోలీసులు ఇబ్బందులే కాకుండా జరిమానాలు తప్పడం లేదు. ఇందులో ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో ఉన్న వివిధ వ్యాపార రంగ సంస్థల కార్యాలయ ముందు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు.

దీంతో రోడ్డుకు ఇరువైపుల చిరువ్యాపారం చేసుకొని కుటుంబాలను పోషించుకొనే కార్మికులను పోలీసులతో పాటు మున్సిపల్ సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తుండడంతో గురువారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు అండగా రోడ్లపై నిరసన వ్యక్తం చేశారు. అయితే ఎన్ని ఆందోళను చేసిన ఫలితమేమి ఉండదని, ముఖ్యంగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తే రోడ్లపై ట్రాఫిక్ సమస్యను నిర్మూలించవచ్చని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### వ్యాపార సంస్థలలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలి... కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి

రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రతి వ్యాపార సంస్థ భవనాల ప్రాంతాలలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటుచేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. పార్కింగ్ స్థలాలు లేకపోవడం వలన రోడ్లపై వాహనాలను నిలపడంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుందని దీంతో పోలీసులతో ఇబ్బందులు వాహనదారులకు తప్పడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని ప్రతి వ్యాపార సంస్థ ప్రాంతంలో పార్కింగ్ స్థలాలను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



## జలగలంచ వద్ద జరభద్రం సుమా ....?



**తాడ్వాయి, ప్రభాతవార్త :**

వేగంగా వెళ్తున్న రెండు ఇసుక లారీలు జలగలంచ వద్ద ఢీ కొన్న సంఘటన శనివారం జరిగింది. తాడ్వాయి గ్రామస్తులు, ప్రయాణికులు ఈ విషయం తెలిపారు. గోదావరి ఇసుకను నింపుకుని మంగపేట మండల పరిధిలోని ఇసుక క్వారీల్లోని ఇసుక లారీలు హన్మకొండకు వెళ్తున్నాయి .తాడ్వాయి దాటి జలగలంచకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న మరొక ఇసుక లారీ ఢీ కొట్టింది. వెనకున్న క్యాబిన్ అంతా నుజ్జు నుజ్జు అయ్యింది. తీవ్రగాయాలతో డ్రైవర్ క్యాబెన్‌లో ఇరుక్కుపోయాడు. దీంతో ఇరు వైపుల వాహనాలు నిలిచిపోయాయి. శనివారం ఉదయం నుండి మధ్యాహ్నాం వరకు కుంటపోతగా వర్షం గుర్తించింది. రోడ్డుపై పడిన వర్షం నీరు తేల్చి బురద మయంగా మరంది. ప్రయాణికులు ఇది గమనించి తాడ్వాయి పోలీసులకు సమాచారం తెలిపరాఉ. ఏసీబీ మిషన్ సహాయంతో డ్రైవర్‌ను బయటకు లాగారు. అబులెన్స్‌లో వరంగల్ తరలించారు. తాడ్వాయి ఏటూరు నాగారంలో పనులు ముగించుకొని వెళ్తన్న కే.కేకన్ జరిగిన సంఘటన చూసి అవాక్కయ్యారు. వారంలో మూడు దఫాలుగా ఇదే సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

### జలగలంచ రోడ్డు మోక్షం ఇప్పట్లో లేనట్లేనా ..?

తాడ్వాయి సమీపంలోని జలగలంచ రోడ్డుకు మోక్షం ఇప్పట్లో లేనట్లేనా అని ప్రయాణికులు, ప్రజానిధులు, కలెక్టర్‌లు ప్రశ్నిస్తున్నారు. వారం రోజుల క్రితమే లారీలు దిగబడ్డాయి. రాత్రి 8 గంటల ప్రాంతంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. దిగబడిన లారీలను బయటకు తీసారు.. ఇప్పుడు రెండు లారీలు ఢీ కొనగా మళ్ళీ వాహనాల రవాణాకు అంతరాయం ఏర్పడింది. ఇలాంటి సంఘటనలు తరుచూ జరుగుతున్నాయి. జలగలంచ రోడ్డు వద్దకు వస్తే జర భద్రం సుమా అని ప్రయాణికులు అనుకుంటున్నారు. ఈ రోడ్డుకు ఇప్పటికైనా మోక్షం లభించేనా .. అనే సందేహాలు కలుగుతున్నాయి. లారీలు ఢీ కొన్న సంఘటన చూసిన జిల్లా పోలీసు అదికారి, జిల్లా వైద్యాధికారి ఆశ్చర్యపోయారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని కోరుతున్నాయి.

## రాజగోపురానికి రూ.50వేలు విరాళం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్న అరుణాచలం దేవాలయ రాజగోపుర నిర్మాణానికి హైద్రాబాద్‌కు చెందిన సతీష్, సునంద దంపతులు వారి కుటుంబసభ్యులు రూ.50వేల విరాళాన్ని శనివారం ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామికి అందించారు. ఇటీవల ఆలయాన్ని దర్శించిన ఆ కుటుంబం తమ కుటుంబానికి మేలు జరగాలని, శివాలయంలో పూజలు నిర్వహించి మొక్కుకున్నారు. వారి మొక్కిన మొక్కులు నెరవేరడంతో దేవాలయంలో రాజగోపుర నిర్మాణానికి రూ.50వేలు విరాళం అందించారని శివనాగస్వామి తెలిపారు. ప్రభుత్వ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉద్యోగం రావడంతో ఆ కుటుంబం ఆనందంతో తమ మొక్కులను తీర్చుకుంది.

# ఈవిఎం గిడ్డంగిని తనిఖీ చేసిన కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శనివారం ఈవిఎం గిడ్డంగిని తనిఖీ చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపబడే పిరీయాడికల్ తనిఖీ నివేదిక సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టరేట్ ప్రాంగణంలో గల ఈవిఎం గిడ్డంగిని తెరిచి ఈవిఎంలను పరిశీలించారు. ఈవిఎం గిడ్డంగుల వద్ద విధులు,పోలీసు గార్డు హాజరు, సమయపాలన రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. గిడ్డంగిలోని అగ్నిమాపక పరిరకాల పరిస్థితిని జిల్లా అగ్నిమాపక శాఖాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈవిఎం గిడ్డంగుల వద్ద



విధులు నిర్వర్తించే పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,సిసిటివి కెమెరాల ద్వారా పరిశీలిస్తుండాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను సందర్శించి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష సామాగ్రిని పరిశీలించారు. భద్రతా, రవాణా



పరంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి జయప్రకాష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగపు తహశీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అక్రమంగా తరళిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

*పర్వతగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



అక్రమంగా తరళిస్తున్న 10 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని పర్వతగిరి పోలీసులు పట్టుకున్న సంఘటన సోమవారం క్రాస్ రోడ్డు వద్ద వెలుగు చూసింది. పర్వతగిరి ఎస్ఐ దేవేందర్, సిబ్బంది నరేష్, రమణ, లింగమూర్తి, బాబురావులు వాహనాలు తనిఖీ చేస్తుండగా 26వేల విలువ చేసే పదిక్వింటాళ్ల బియ్యంతో పాటు టాటా ఏసీ వాహనాన్ని సీజ్ చేసి, నిందితులు తేజావత్, వినిత్, భగవ్ బాలు అనే వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు వారు పేర్కొన్నారు.

## 12 లీటర్ల గుడుంబా పట్టివేత

### రెండు ద్విచక్రవాహనాలు సీజ్

*గూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



మండలంలోని మ త్రిమిట్ట ప్రాంతంలో శనివారం ద్విచక్రవాహనాలపై అక్రమంగా రవాణా చేస్తున్న 12 లీటర్ల గుడుంబాను పట్టుకోవడం జరిగిందని గూడూరు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్రిమిట్ట ప్రాంతంలో రూట్‌వాచ్ చేస్తుండగా వీరు గుడుంబా రవాణా చేస్తూ దొరికారని తెలిపారు. ఖానాపురం మండలం నాజీతండాకు చెందిన భూక్య కిషన్, లక్ష్మణ్‌తండాకు చెందిన గుగులోతు బుజ్జి, బోటిమీదితండాకు చెందిన భూక్య బాలులు కలిసి తమ ద్విచక్రవాహనాలపై గూడూరుకు తరలిస్తూ మ త్రిమిట్ట వద్ద పట్టుబడ్డారని తెలిపారు. ఈ ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి పట్టుకున్న గుడుంబాతో పాటు రెండు ద్విచక్రవాహనాలను ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఈ రూట్‌వాచ్‌లో హెచ్‌సి బుచ్చయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## జె.ఎన్.టి.యు. గ్రూప్ I పరీక్ష కేంద్రం

*కొడిమ్యాల ప్రభాతవర్త:*

జె.ఎన్.టి.యు. ఇంజనీరింగ్ కళాశాల నాచుపల్లిలో గ్రూప్ 1 సర్వీస్ పరీక్ష కేంద్రంతేది: 16-10-2022 ఆదివారంపరీక్ష సమయం ఉదయం పది గంటల ముప్పై ని॥ నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుంది. ఈ పరీక్ష కేంద్రంలో 744 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాస్తున్నారు. అభ్యర్థులను డాక్యుమెంట్స్ మరియు బయోమెట్రిక్ పరిశీలన కొరకు ఉదయం ఎనిమిది గం॥ల నుండి పరీక్ష కేంద్రంలోనికి అనుమతించబడును. మరియు ఉదయం పది గంటల పదిహేను ని॥లకు గేటు మూసివేయబడుతుంది. పరీక్ష వ్రాసే అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్ మరియు ఏదైన ఒక గుర్తింపు కార్డు తప్పని సరితీసుకురావాలని, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవు అని, హాల్ టికెట్ లోని నిబంధనలను అనుసరించి మాత్రమే లోనికి అనుమతించబడును అని, పరీక్ష కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి అయినవని పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ డా॥ డి. రమేష్, ప్రిన్సిపాల్, జె.ఎన్.టి.యు.హెచ్. ఇంజనీరింగ్ కళాశాల గారు వివరించారు.

## ధ్వంసమైన రోడ్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

### - మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావు డిమాండ్

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో మడక గ్రామం నుండి గుంపుల వరకు ఇసుక రీచ్‌ల వల్ల ధ్వంసమైన రోడ్లను పున: నిర్మాణం చేయాలని మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ.... పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి 6నెలల క్రితం మడక గ్రామం నుండి గుంపుల వరకు రోడ్లు మంజూరు అయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని పాలాభిషేకం చేయడం తప్ప అమలుకు నోచుకున్న పరిస్థితులు లేవని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిపించిన పాపానికి దాసరి మనోహార్ రెడ్డి అక్రమ ఇసుక అమ్ముకునే దానిమీద శ్రద్ధ తప్ప, ధ్వంసమైన రోడ్ల పున: నిర్మాణంపై లేదని, సెప్టెంబర్ 23వ తేదిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మడక గ్రామం నుండి గుంపుల వరకు ఇసుక రీచ్‌ల వల్ల ధ్వంసమైన రోడ్ల పున: నిర్మాణం చేయాలని పాదయాత్ర చేసి 20 రోజులు గడుస్తున్న స్థానిక టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమని అన్నారు. ఓదెల మండలంలోనే 11 ఇసుక రీచ్‌లను పిలవడం, అనధికారంగా ఇసుక పెద్ద మొత్తంలో డంప్ చేసి ఎలాంటి వే బిల్ లేకుండా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం, ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా ఇదంతా జరగడం అసంభమని అన్నారు. రోడ్ల ధ్వంసం వల్ల బాయమ్మపల్లి గ్రామానికి చెందిన బొడిగె సమ్మయ్య అనే రైతు సైకిల్ నుండి పడిపోవడంతో చేయి విరిగిందని, ఈ పాపం టిఆర్ఎస్ నాయకులకు, ఎమ్మెల్యేకు తాకుతుందని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే మట్టి ఇసుక అమ్ముకోవడం, తన సోదరుడు బొంపల్లి గ్రామంలో గుట్ట మట్టి అమ్ముకోవడం ఇలా రెండు సార్లు గెలిపించినందుకు నేను ఏది వదిలిపెట్ట అన్నట్లు ఎమ్మెల్యే వ్యవహారం ఉందని, పెద్దపల్లి ప్రజలందరూ ఈ పరిస్థితులను గమనించాలని, రాబోయే 10 రోజుల్లో మడక నుండి గుంపుల వరకు ధ్వంసమైన రోడ్లను పున: నిర్మాణం చేయకపోతే రోడ్ల గురించి, అక్రమ ఇసుక రవాణాపై కాంగ్రెస్ పార్టీ తరపున మా కార్యాచరణ ఉంటుందని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సర్పంచ్ అంకం రమేష్, ఎంపిటిసిలు రాగిడి రవీందర్ రెడ్డి, తిప్పారపు శారద సంపత్, మాజీ వైస్ ఎంపిపి అంబాల కొమురయ్య, మాజీ ఎంపిటిసి బొడకుంట శంకర్, నీర్ల శ్రీనివాస్, చొప్పరి రాజయ్య, మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్ రెడ్డి, రజనీకాంత్, బొంగోని శ్రీనివాస్, ఆళ్ళ సుమన్ రెడ్డి, కట్కూరి సమ్మిరెడ్డి, రాహుల్, సొల్లు రంజీత్, తోట శ్రీనివాస్, ఐలయ్య, రఫీక్, మనోజ్, శ్రీనివాస్, సుమంత్, వీరయ్య, నర్సింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం

*కొడిమ్యాల ప్రభాత వార్త:*



కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ నూతనంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా కుటుంబ సభ్యులతో కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకొని రాగా బృందావనం రిసార్ట్‌లో కొడిమ్యాల సంగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ లు ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కొండగట్టు ఆలయ డైరెక్టర్ ఒల్లాల లింగాగౌడ్, తిరుమలాపూర్ ఎంపిటిసి బసనవేని మహేష్, నాయకులు గంగుల మల్లేష్ యాదవ్, అంబటి తిరుమలేష్, అబ్దుల్ శుఖూర్, పాశం రాజ్‌పాల్, చల్‌పల్లి హరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మార్కెట్ కమిటి చైర్మన్‌గా అంబాల లతకు అవకాశం కల్పించాలి

### - దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా నా సతీమణి అంబాల లతకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ గణపతిలకు దళిత రత్న అవార్డు గ్రహీత, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు) వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ.... జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా మహిళా రిజర్వేషన్ కావడం వలన నా సతీమణికి అన్ని అర్హతలు ఉన్నాయని, తెలంగాణ ఉద్యమం 2001న రైతు నాగిలి గుర్తు నుండి నేటి వరకు కూడా తెలంగాణ ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేస్తున్నానని తెలిపారు. కళాకారునిగా డప్పు కొడుతూ ఆటపాటలతో దరువేస్తూ తెలంగాణ ఉద్యమంలో ఒక ఉద్యమకారునిగా ఆహర్నిశలు కష్టపడుతూ నా వంతు పాత్ర పోషించడం జరిగిందన్నారు. ఒక చిత్రకారునిగా (ఆర్టిస్ట్)గా కమలాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ గుర్తు గ్రామ గ్రామాన వాల్ రేటింగ్ చేస్తూ ప్రచారం చేయడంలో క్రియాశీల పాత్ర పోషించానన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ ధూంధాంల ద్వారా ఊరు ఊరునా ప్రజలను చైతన్యం చేస్తూ వివిధ ఛానల్లో, పత్రికలలో ప్రచారం చేయడమే కాకుండా 2009 మళ్ళీ దశ ఉద్యమం కోసం దేశ రాజధాని ఢీల్లీలోని జంతర్ మంతర్ వద్ద నియోజకవర్గం నుండి సుమారు 500 మంది జర్నలిస్ట్‌లను తీసుకువెళ్ళి ఉద్యమానికి క్రియశీల పాత్ర పోషించడం జరిగిందన్నారు. కావున అన్ని అర్హతలు ఉన్న నా సతీమణి అంబాల లతకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## గుడుంబా తయారి సామాగ్రి పట్టివేత

*పర్వతగిరి అక్టోబర్ 15, ప్రభాతవార్త*



గుడుంబా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పట్టికను పర్వతగిరి పోలీసులు పట్టుకున్న సంఘటన మండలంలో టూక్యతండా సమీపంలో చోటు చేసుకుంది. పర్వతగిరి ఎస్ఐ దేవేందర్‌తో పాటు సిబ్బంది పె ట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో టూక్యతండా గ్రామ సమీపంలో ముగ్గురు వ్యక్తులు బానోతు రవీందర్, అజ్మీర బ్రింజీ, అజ్మీర దేవ్‌సింగ్‌లు అక్రమంగా నల్లబెల్లి, పటికను తరళిస్తున్నట్లు గురించి కేసు నమోదు చేసి సామాగ్రినా స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.

## కుల బహిష్కరణకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

### -ఆర్డీఒ వినోద్‌కుమార్

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*



కుల బహిష్కరణకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆర్డీఒ వినోద్‌కుమార్ తెలిపారు. మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో యాదవ సంఘం నుండి కుల బహిష్కరణ చేసినట్లు నక్క పద్మ ఫిర్యాదు మేరకు ఆర్డీఒ వినోద్‌కుమార్ ఆత్మకూర్ గ్రామ పంచాయితీలో శనివారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు, ఫిర్యాదుదారుల నుండి వాంగ్మూలం తీసుకుని, వివాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. నక్క పద్మ ఇంటి వద్ద గల ఖాళీ స్థలం విషయంలో కుల పెద్ద మనుషులు చెప్పినట్లు వినకుంటే కుల బహిష్కరణ చేసారాని ఆమె తెలిపారు. వివాద స్థలాన్ని తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపిడిఒ బీమేష్‌రెడ్డితో కలిసి ఆర్డీఒ పరిశీలించి...స్థల పత్రాల ప్రకారం విచారణ చేయాలని ఎంపిడిఒకు సూచించారు. స్థల వివాదాలుంటే సంబంధితాధికారులకు ఫిర్యాదు చేయాలి కానీ ఇలా పంచాయితీలు పెట్టి కుల బహిష్కరణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ మహేశ్వర్‌రెడ్డి, ఆర్ఐ ఉమేష్, సర్పంచ్ చౌట్‌పల్లి లావణ్య అంజయ్య, ఉపసర్పంచ్ నేరెళ్ళ శ్రీధర్, ఎంపిటిసి తుమ్మల పుష్ప రాజరెడ్డి, కార్యదర్శి వినితలు పాల్గొన్నారు.




## మునుగోడులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే



**పరకాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

మునుగోడు అసెంబ్లీ ఉప ఎని ్నకలను పురస్కరించుకొని శనివారం చెల్మెడ గ్రామంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటితో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా దర్మారెడ్డి మాట్లాడుతూ మునుగోడు నుండి బిజెపి పతనం ఖాయం మోది మయాంలో దేశం నిలువు దోపిడి చేస్తున్నారన్నారు. కాంట్రాక్టులు స్వార్ధ్య ప్రయోజనాలకే ఈ ఉప ఎన్నిక అని ఆయన అన్నారు. ఏడు దశాబ్దాల ప్రభుత్వం సంపదను అమ్ముకున్న మోది సర్కార్ బిజెపిని ఉపేక్షిస్తే దేశాన్ని అమ్ముకుంటారు. ముఖ్యమంత్రి కేసిఆర్ హయాంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజారిటితో గెలిపించి సీఎం కేసిఆర్‌కి బహుమతిగా ఇవ్వాలని ఎమ్మెల్యే గ్రామ ప్రజలను కోరారు. రైతుల్లో నవ చైతన్యానినికి సీఎం కేసిఆర్ నాంది పలికారని, రైతుబందు పథకం ద్వారా ప్రభుత్వం ఎకరాకు రూ. 10వేలు పంట సాయం అందిస్తునదని రైతులను చైతన్య పరిచారన్నారు. అన్నదాత మృతిచెందిన వారం రోజుల్లో రైతుబీమా పథకం ద్వారా చనిపోయిన రైతు కుటుంబానికి సర్కారు రూ.5లక్షలు అందజేయడం జరుగుతుందని, రైతులు పండించిన పంటకు మార్కెటింగ్ గిట్టుబాటు ధర కల్పించేందుకు కేసిఆర్ కృషి చేశారన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే సీఎం కేసిఆర్ ఆకాంక్షకు అనుగుణంగా వ్యవసాయ రంగానికి కీలకంగా మారనున్న సాగు నీరు, విద్యుత్, పెట్టుబడి సాయం, విత్తనాలు, ఎరువుల సాయం తదితర అంశాలపై ముఖ్యమంత్రి కేసిఆర్‌తో సుదీర్ఘంగా చర్చించి సమస్యల పరిష్కారంపై తనదైన ముద్రవేశారని తెలిపారు. మోది, అమీ్షాలు ఎన్ని కుయుక్తులు పన్నినా మునుగోడు ఉపఎన్నికల్లో టిఆర్ఎస్ గెలుపును నిలువరించలేరనిఅన్నారు. కాంగ్రెస్‌పార్టీ మునిగిపోయేపడవగా అభివర్ణించారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

**ఐనవోలు, ప్రభాతవార్త**



మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘన్ణంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ కడ్దూరి రాజు,విద్యా కమిటీ చైర్మన్ పొన్నాల రాజు అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో పార్కింగ్‌కు రోడ్డే గతి

**- అధికారులకు లేదు మతి**
**- బస్టాండ్ సమీప గల్లీలన్నీ పార్కింగే**
**- ప్రత్యామ్నాయం లేని పరిష్కారం**





**పరకాల- ప్రభాతవార్త**

పరకాల ముని ్సపాలిటీ దినదినాభివృద్ధి చెందుతున్నా సౌకర్యాల కల్పన మాత్రం శూన్యం. నియోజకవర్గ కేంద్రమైన పరకాల బస్టేషన్ ప్రాంతంలో, కూరగాయల మార్కెట్ ప్రాంతంలో రోడ్డు మీదనే వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. అవసరాల కోసం వచ్చే వారు వాహనాలు నిలుపడానికి పార్కింగ్ లేక జరిమానాల పాలవుతున్నారు. ఇకపోతే బస్‌స్టేషన్ సమీపంలోని కల్లు మండువా వీధి, మార్కెండేయ కాంప్లెక్స్‌లోని ప్రైవేటు సందులో వాహనాలను ఉదయం నుంచి రాత్రిదాక పార్కింగ్ చేసి పోతుంటారని ఆయా ప్రాంతాల దుకాణదారులు వాపోతున్నారు. ప్రతిరోజు పోలీసులు బస్టేషన్ కూడలి వద్ద తనిఖీల పేరిట వాహనాలకు జరిమానా విధించడం ఆనవాయితీగా మారింది. ఆయాషాపు ముందు వాహనాన్ని నిలిపితే వారి ఫోన్‌కు జరిమానా మెసేజ్ వస్తోందని వాపోతున్నారు. దీంతో తమ వ్యాపారాలు నష్టం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయండి....

ప్రజలకు, వ్యాపారస్తులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఉండేందుకు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ప్రత్యామ్నాయం చూపకుండా పనిష్‌మెంట్ భావ్యమా అని ప్రశ్నిస్తున్నారు. ముందు పార్కింగ్ స్థలాల ఏర్పాటు చేసినట్లయితే అక్కడ వాహనాలను నిలిపి షాపింగ్ చేయడానికి అవకాశం ఉంటుందని పలువురు చెబుతున్నారు. కాగా పరకాలలో పురపాలకులు, పోలీస్‌శాఖల ఆధ్వర్యంలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

**వర్ధన్నపేట,అక్టోబర్15,ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన చెరుకు సోమనాథం(70)ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. ఈవిషయం తెలుసుకున్న పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామరి ్శంచి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శలో మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ,కౌన్సిలర్ తోటకురి రాజమణి, తుమ్మల రవీందర్,బుక్యా శ్రీనివాస్, మంచాల రామకృష్ణ, మండలపార్టీఅధ్యక్షులు తూల్లకుమారసా ్వమి, జగిల్ల వీరాస్వామి, ఏళ్లగౌడ్, కొమురయ్య ఉన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

**రాయపర్తి, ప్రభాతవార్త**



పెట్రోల్ బంక్‌ల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐ బండారి రాజు అన్నారు. శనివారం మండలంలోని కిష్టాపురం క్రాస్‌లోని పెట్రోల్ బంక్ యజమానులకు సూచించారు. పెట్రోల్ బంక్‌లలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఆయన అన్నారు. రోడ్డుకు ఇరువైపులా సీసీ కెమెరాలు భిగించి వచ్చిపోయే వాహనాలకు కవర్ చేసేలా ఉండాలని తెలిపారు. పెట్రోల్ పోసే సిబ్బంది వాహనదారులకు హెల్మెట్ ఉంటేనే పెట్రోల్ పోయాలని సూచించారు. వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని లేని యెడల వారికి చట్ట ప్రకారం జరిమానా విధించబడుతుందన్నారు.

## మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలామ్

**బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను**



**పరకాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

అందరు పూజించదగిన వ్యక్తి, తన పరిశోధనలలో ప్రపంచ దేశాల దృష్టిని మన దేశం వైపు ఆకర్షించిన మహోన్నత వ్యక్తి మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్‌కలామ్ అజాద్‌ను నిత్యం స్మరించుకోవాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కా ్యంపు కార్యాలయంలో అబ్దుల్‌కలామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం శ్రీను మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి శాస్త్రవేత్త అబ్దుల్ కలాం అజాద్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన విషమ న్నారు. రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా ఆయన మన దేశానికి అందించిన సేవలు ఎప్పటికి మరువలేనివన్నారు. భారత రాష్ట్రపతి పదవికి ముందు డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్, ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)లో ఒక ఏరోస్పేస్ ఇంజనీర్ పనిచేశారని తెలిపారు. అటువింటి విద్యావేత్త, జ్ఞానవంతులను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సిలువేరు మొగిళి, పిఎసిఎస్ మాధారం చైర్మన్ నల్లెళ్ల లింగమూర్తి, పరకాల, వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎండి. జలాలోద్దిన్, మున్సిపల్ కౌన్సిలర్లు, అడప రాము, మార్క ఉమాదేవి, రఘుపతిగౌడ్, ఏకు రాజు, పిఎసిఎస్ డైరెక్టర్ పంగగిరి శ్రీనివాస్, ఆలయ కమిటీ డైరెక్టర్లు బొచ్చు వెంకటేష్, ఏకు రఘుపతి, పట్టణ కమిటీ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు దుంపేటి నాగరాజు, బొట్ల నరేష్, బండి వెంకటేష్, ఏకు రమేష్, సూదమల్ల రమేష్, మొలుగూరి శ్రీనివాస్, దుప్పటి సుజయ్, రాణా, బొచ్చు జితేందర్, ఎండి. బియాబానీ, మున్నా, బొచ్చు జెపి, మునుకుంట్ల రాజు, బోంపెల్లి విజేందర్‌రావు, ఎండి. అల్తఫ్, బొచ్చు భద్రయ్య, సిలువేరు రాఘవ, వెంకటేష్, మంద విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కాళీప్రసాద్‌కు బిజెపి నేతలు సన్మానం

**పరకాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) రాష్ట్ర అద్యక్షునిగా ఎన్నికైన డాక్టర్ కాళి ప్రసాద్ శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పట్టణ బిజెపి నేతల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకైన ఐఎంఏ శాఖకు పరకాల ప్రాంత వాసి, బీసీ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ కాళీప్రసాద్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక కావడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఇప్పటి వరకు గార్డియన్ హాస్పిటల్ స్థాపించి వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజలకు వైద్య సేవలందించారని తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారని తెలిపారు. రాభోవు రోజుల్లో ప్రజలకు వైద్య సేవలందజేస్తూ మరెన్నో పదవులు పొందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పరకాల పురపాలక సంఘం మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా నాయకులు నాయకులు ఎర్రం రామన్న, మామిళ్లపల్లి సారంగపాణి, ధర్నా నారాయణదాస్, బిజెపి పరకాల పట్టణ అద్యక్షులు మార్త బిక్షపతి, నాయకులు గాజుల నిరంజన్, క్కల విజయ్, సంగ పురుషోత్తమ్, నాగెల్లి రంజిత్, నాయకులు మందటూనీత్ బలభద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పథకంపై ప్రత్యేక గ్రామ సభ

**పర్వతగిరి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



రావూరు గ్రామపంచాయతీలో ఉపాధిహామి పథకంలో భాగంగా ప్రత్యేక గ్రామ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధిహామి పనులను గుర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి సంతోష , వార్డుమెంబర్లు ఈసీ రాజు, టీఏ గణేష్, కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, ఉపసర్పంచ్ అమ్మీలాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చైతన్య డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రీ పీహెచ్‌డీ పరీక్ష ఫలితాలు విడుదల

*నయీమ్ నగర్, అక్టోబరు 15, ప్రభాతవార్త:*




హన్మకొండ కిషన్‌పురలోని చైతన్య డీమ్డ్ విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన ప్రీ పీహెచ్‌డీ పరీక్షా ఫలితాలను కులపతి డాక్టర్ సిహెచ్ వి.పురుషోత్తంరెడ్డి శనివారం ఉదయం 11గంటలకు విడుదల చేశారు. ఇట్టి పరీక్షలో 143మంది విద్యార్థులు హాజరు కాగా, 140మంది విద్యార్థులు 97.90శాతంతో ఉత్తీర్ణులయ్యారు. ఈ పరీక్షలను సంపూర్ణ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.రవీందర్, ఓఎస్‌డీ వీరవెంకటయ్య, డీన్ అడ్మినిస్ట్రేషన్ ఆచార్య ఎస్.కవిత, డీన్ అడ్మినిస్ట్రేషన్ ఆచార్య ఎస్.సుమ, డీన్ సైన్స్ డాక్టర్ బీఎస్.అనురాధ, డీన్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ డాక్టర్ పి.కృష్ణమాచారి, డీన్ ఇంజనీరింగ్ డాక్టర్ జి.శంకర్‌లింగం, డీన్‌ఫార్మసీ వి.మల్లికార్జున్, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య ఎ.రమేష్‌బాబు, ఆచార్య బి.రాజేందర్, యం.వరప్రసాద్, జి.సతీష్, వివిధ శాఖాధిపతులు పాల్గొన్నట్లు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య ఎం.జగదీశ్వర్ తెలిపారు.

## ఆర్ట్స్ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 15, ప్రభాతవార్త:*



డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం 91వ జయంతి శనివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం గొప్ప శాస్త్రవేత్త అని, ఆయన జీవితం నేటితరానికి ఎంతో మార్గదర్శని, ఆయన నిరంతరం దేశ రక్షణకోసం మిస్సైల్ రూపకల్పన విధానంలో జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అబ్దుల్‌కలాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు, కళాశాల సహాయక రిజిస్టర్ కిష్టయ్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు అబ్దుల్‌కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఐపీఎంఎం-2022 పోస్టర్ ఆవిష్కరణ

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 15, ప్రభాతవార్త:*

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఈనెల 28-29 జరుగు భౌతికశాస్త్ర



విభాగం రెండురోజుల జాతీయ సదస్సు "ఇన్నోవేషన్స్ ఇన్ ఫిజిక్స్ ఆఫ్ మోలిక్యుల్స అండ్ మెటీరియల్స్(ఐపీఎంఎం-2022) పోస్టర్‌ను వీసీ ఆచార్య తాటికొండ రమేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి, విభాగ అధిపతి డాక్టర్ సిజె.శ్రీలత, విభాగ ఆచార్యులు డాక్టర్ మంజుల, డాక్టర్ ఎ.నరేందర్, డాక్టర్ పద్మజ, డాక్టర్ ఇవి.రావు, డాక్టర్ నరసింహులు తదితరుల పాల్గొన్నారు. రెండురోజుల జాతీయ సదస్సు డైరెక్టర్‌గా ఆచార్యసిజె శ్రీలత, కన్వీనర్‌గా డాక్టర్ జి.పద్మజ వ్యవహరిస్తారని డాక్టర్ సిజె.శ్రీలత తెలిపారు. ఆసక్తి అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అక్టోబర్ 24వ తేదీలోగా తమ పేపర్‌లను విభాగంలో సమర్పించాలని ఆమె తెలిపారు

## అకాలవర్షాలతో చేతికొచ్చినచీ పంట నీటిపాలు

*శాయంపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:*



మండలంలోని పెద్దకొడెపాక గ్రామానికిచెందిన రైతు తడక ఈశ్వరయ్య వరిపంట శనివారం రాత్రి కురిసిన భారీ వర్షాలతో చేతికి వచ్చిన పంట నీటిపాలు కావడంతో రైతు ఆవేదన వ్యక్తంచేశారు. తనకు ఉన్న రెండు ఎకరాల భూమితోపాటు ఏడు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని మొత్తం 9ఎకరాలు వరిపంటను వేయగం పంట పుష్కలంగా పండి కోతకు సిద్ధంగాఉందని మురిసిపోయేలోపే అకాల వర్షంతో తన వరిపంట నీటిపాలు కావడంతో రైతు కన్నీరు మన్నీరుగా అప్పుతెచ్చి పంటలువేసి ఉన్న అప్పు తీరుద్దామంటే ఇంకా ఎక్కువ అప్పుల్లో కూరుకోయానని, రాత్రికి రాత్రే తన పంట నష్టపోవడంతో కోలుకోలేని పరిస్థితికి చేరుకున్నాడు. ప్రభుత్వం ఈ నిరుపేద రైతుకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థులకు క్రికెట్ కిట్, ఫ్యాన్లు అందచేత

*శాయంపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:*



మండలకేంద్రంలోని పెద్దకొడెపాక ప్రభుత్వ పాఠవాలలో శనివారం టీం కేర్ అండ్ షేర్ ఫౌండర్ ఆఫ్ ప్రెసిడెంట్ సురేష్, మొగిలి, వైస్‌ప్రెసిడెంట్, లక్ష్మణ్ ఆధ్వర్యంలో పెద్దకొడెపాక ప్రభుత్వ పాఠశాలలకు కావాల్సిన క్రీడావస్తువులు, ఫ్యాన్‌లు సుమారు ఒకలక్ష విలువచేసే పరికరాలను అందచేశారు. ఆటవస్తువులు, పాఠశాలకు సంబంధించిన ఫ్యాన్లు అందచేసినందుకు విద్యార్థులు టీం కేర్ అండ్ షేర్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు టీంకేర్ అండ్ షేర్ ఫౌండర్ వారు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ*



భారతదేశ 11వ రాష్ట్ర పతి ఏపీజే అబ్దుల్‌కం దేశానికి అందించిన సేవలు చిరస్మీరణీయమని హన్మకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం అబ్దుల్ కలాంజ జయంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో హన్మకొండ అండ్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షతన తెలంగాణలో త్వరలో జరిగే భారత జోడో యాత్రపై, మునుగోడు ఉప ఎన్నికలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో త్వరలో జరగబోయే భారత్ జూడో యాత్రలో రాహుల్‌గాంధీతో కలిసి పాదయాత్రలో పాల్గొనడానికి ప్రతి నియోజకవర్గం నుండి ఇద్దరి పేర్లను ఇవ్వాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై రాహుల్‌గాంధీ చేస్తున్న భారత్‌జోడో యాత్రను సోషల్ మీడియాలో వైరల్ చేయాలి. డివిజన్ అధ్యక్షులు డివిజన్లలో కమిటీలు త్వరితగతిన ఏర్పాటు చేయాలని ప్రతీ బూత్ నుండి ఇద్దరిని సోషల్‌మీడియా ఇంచార్జిలను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో పదో డివిజన్ కార్పొరేట్ తోట వెంకటేశ్వర్లు, డా.పులి అనిల్‌కుమార్, సరళ, మిర్జా అజీజుల్లాబేగ్, సతీష్, మహమ్మద్ ఖాజా మైనోద్దిన్ తదితరులుపాల్గొన్నారు.




## పేదింటి ఆడబిడ్డ తల్లిదండ్రులకు కళ్యాణలక్ష్మి అండా

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



పేదింటి ఆడబిడ్డ పెళ్లి తల్లిదండ్రులకు భారం కావద్దనే మహోన్నత ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసిఆర్ కళ్యాణలక్ష్మి ద్వారా అండగా నిలుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శనివారం హన్మకొండ 105 నియోజకవర్గ పరిధిలోని 92మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబాకర్ చెక్కులను అంబేద్కర్ భవన్‌లో స్థానిక కార్పొరేట్స్ సమక్షంలో లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఇంటికి ఒక మేనమామ వలే తోడుగా ఉండి కళ్యాణలక్ష్మి, షాదీముబాకర్ పథకాల ద్వారా 100016లను అందించడం జరుగుతుందన్నారు. హనుమకొండ తహసీల్దార్ జి. రాజ్‌కుమార్, సంబంధిత డివిజన్ కార్పొరేటర్స్ వేముల శ్రీనివాస్, దాస్యం అభినవ్ భాస్కర్, చొన్న మదు, సోద కిరణ్, ఇమ్మడి లోహితరాజ్, మానవరాంప్రసాద్, హన్మకొండ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వేతనం డబ్బులు అడిగితే చితకబాదారు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాదితుడు

*నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

చిట్‌ఫండ్ కంపెనీలో ఉద్యోగంలో చేరిన తనకు వేతనం డబ్బులు ఇవ్వమని అడిగినందుకు చిట్‌ఫండ్ కంపెని బ్రాంచి మేనేజర్ తనపై దురుసుగా ప్రవర్తించి చితకబాదాడని ఓ బాదితుడు నర్సంపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. మండలంలోని దాసరిపల్లి గ్రామానికి చెందిన బుడగొండ రాజు మూడు నెలల క్రితం పట్టణంలోని అక్షర చిట్‌ఫండ్ కంపెనీలో ఉద్యోగంలో చేరి నెలకు రూపాయలు 9వేల వేతనం కుదుర్చుకున్నాడు. రెండు నెలల నుంచి వేతనం డబ్బులు ఇవ్వకపోవడంతో డబ్బులు ఇవ్వమని అడుగగా చిట్‌ఫండ్ మేనేజర్ తనను దుర్భాషలాడుతూ డబ్బులు ఇవ్వము ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ బూతులు తిట్టి మరికొంత మందితో తనను చితక బాదాడని పోలీసులకు పిర్యాదు చేశారు. తనకు డబ్బులు ఇవ్వకపోవడమే కాకుండా తనను చితకబాదితన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## భద్రీనాద్‌లో నర్సంపేట డాక్టర్ మృతి

*నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణానికి చెందిన శ్రీనివాసనర్సింగ్‌హోమ్ డాక్టర్ చామర్తి ఉషారాణి శనివారం తెల్లవారు జామున భద్రీనాద్ యాత్రలో మృతిచెందారు. డాక్టర్ ఉషారాణి నర్సంపేటలో వైద్యవృత్తిలో కొనసాగుతూ ఎంతో మందికి సేవలు అందించారు. ఆమె తన కుటుంబ సభ్యులతో పాటు మరికొంత మందితో కలిసి ఉత్తరాంచెల్ రాష్ట్రంలో కేదరినాథ్ భద్రీనాద్‌యాత్రకు వెళ్లారు. తెల్లవారు జామున గుండె పోటుతో మృతిచెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు ఇద్దరు కూతుళ్ల భర్త నందకిషోర్‌లు ఉన్నారు. ఆమె ప్రార్థివ దేహాన్ని భద్రీనాద్ నుంచి ప్రత్యేక ఎలిక్యాప్టర్‌లో డెహరాడూన్ పట్టణానికి తరళించి పోస్టుమార్టం నిర్వహించారు. అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో ఆమె ప్రార్థివ దేహాన్ని నర్సంపేటకు తీసుకురానున్నట్లు బందువులు తెలిపారు.

**ఎమ్మెల్యే సంతాపం....**

డాక్టర్ ఉషారాణి మృతిపట్ల స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సంతాపాన్ని ప్రకటించారు. ఇటి కార్యక్రమంలో డాక్టర్ మనోజ్‌లాల్, డాక్టర్ భారతి, గుడిపూడి అరుణభారతి, చిలువేరు రజినిభారతి, పెండెం రాజేశ్వరి, గుర్రపు అరుణ, వాసం కరుణ, నాయిని సునిత, తక్కళ్లపెల్లి ఉమ, కొయ్యడి సరళ ఉన్నారు.






## మొక్కలతోనే పర్యావరణానికి రక్షణ

నెక్కొండ, అక్టోబర్ 15, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలను నాటి పర్యావరనాన్ని పరిరక్షించాలని సిఐ హరిరామ్, ఎస్ఐ సీమా పర్వీన్‌లు అన్నారు. శనివారం నెక్కొండ మండల కేంద్రంలోని పోలీస్టేషన్ ఆవరణంలో గ్రీన్ చాలెంజ్ అవార్డు గ్రహ ఇత వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో చేతుల మీదుగా సపోట మొక్కలను నాటడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కాలుష్యాన్ని నివారించాలంటే మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాంతాలు వేరైనా జాతి కోసం పనిచేద్దాం

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త



సిద్ధాంతాలు వేరైనా జాతికోసం పనిచేద్దామని మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్‌ముదిరాజ్ అన్నారు. శనివారం మేపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ ్స అసోసియేషన్ తెలంగాణ యూనియన్ నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో డివిజన్ అధ్యక్షులు గోనెల బిక్షపతి ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్‌ల పెద్దల సిద్ధంతాలు వేరు అయినా విద్యార్థుల ప్రయోజనాల కోసం జాతి ఐక్యత కోసం రిజర్వేషన్ కోసం పనిచేయాలని అన్నారు. రానున్న కాలంలో ముదిరాజ్ జనాభా ప్రకారం ఆలోచన చేసి ఐక్యత కోసం అన్ని సంఘాలు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు దండు చిరంజీవి, సోనబోయిన రవిచంద్ర, పిట్టల కుమార్, కీసరి సాంబ, దొంతరబోయిన నగేష్, రాజు, పిట్టల రాజు, చెవ్వ సతీష్, చొప్పరి శోభన్, ముత్యం రాజు, మత్యం రాజు, ప్రవీణ్, పెండ్యాల కృష్ణ, సాంబరాజు, లక్క హరీష్, రొడ్డ కుమారస్వామి, చేరాలు, హంస సురేందర్ పాల్గొన్నారు.

## పట్టణంలో పశువుల సందడి... పట్టించుకునేవారేరి..

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో ప్రధాన రహదారులపై పశువులు సందడి చేస్తున్నప్పటికి ఎవరు పట్టించుకోవడం లేదని పట్టణ వాసులు వాపోతున్నారు. నర్సంపేట మున్సిపాలిటిగా ఎదగడం రోజు రోజుకు అభివృద్ధి చెందుతుంది. ఈ క్రమంలో డివిజన్‌లోని చుట్టుపక్కల గ్రామాల వారు వేళ సంఖ్యలో నర్సంపేటకు వచ్చిపోతుంటారు. అయితే ఇటీవల కాలంలో ప్రధాన రహదారిపై పశువులు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. ప్రతి రోజు ఉదయాన్నే మున్సిపాలిటి సిబ్బంది రోడ్లను శుభ్రం చేస్తుంటారు. కాని పశువులను మాత్రం పట్టించుకోక పోవడంతో ప్రధాన సెంటర్లలో పశువులు వాహనదారులకు ఇబ్బందిని కలిగిస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకవర్గ సభ్యులు పశువులపై దృష్టి పెట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ప్లాస్టిక్ నివారణతోనే స్వచ్ఛత




నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ప్లాస్టిక్‌ను నివారించి స్వచ్ఛ నర్సంపేట పట్టణంగా నిర్మించాలని మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ అన్నారు. శనివారం క్లీన్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా నర్సంపేట మెప్మా ఆధ్వర్యంలో వార్డులలో ప్లాస్టిక్ మెప్మా ఆర్‌పిలు మహిళ ద్వారా ప్లాస్టిక్ నివారించడం జరిగింది. మరికొంత మంది మహిళలచే పేపర్ బ్యాగులను తయారు చేయించడం జరిగింటి. ఇట్టి కార్యక్రమంలో నాయిని వెంకటస్వామి, మున్సిపల్ కమీషనర్ వార్డు కౌన్సిలర్, మెప్మా ఆర్‌పి అధ్యక్షులు, మెప్మా సిబ్బంది, ఎడీయంసీయస్‌కే వహీద, టిఎల్ఎఫ్ ఒబీలు సీఎల్ఆర్‌పి సుమలత, టిఎల్ఎఫ్ ఆర్‌పి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిని జయముఖి కళాశాల

చెన్నారావుపేట, ప్రభాతవార్త




స్థానిక నర్సంపేట జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మేడ్చల్ హైదరాబాద్ కళాశాలలో 25 సంవత్స రాలను పురస్కరించుకొని సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్‌లో భాగంగా రెండు రోజుల నేషనల్ లెవల్ టెక్నికల్ సిమ్పోసియమ్ ప్రొమోథాన్ 2022 బీటెక్ మూడవ సంవత్సరం ఈఈఈ విభాగం విద్యార్థులు ప్రాజెక్ట్ ఎక్స్పోలో వారు తయారు చేసిన నూతన ఆవిష్కరణలు, ప్రొటెక్షన్ ఆఫ్ పవర్ సిస్టమ్ ఫ్రమ్ పిక్‌లోడ్ డిమాండ్, అంటి స్లీప్ అలారం ఫర్ డ్రైవర్స్‌లను ప్రదర్శించారు. మొత్తం 60 ప్రాజెక్టులలో ఉత్తమ ప్రాజెక్టుగా నిలవడమే కాకుండా ద్వితీయ స్థానం తృతీయ స్థానం దక్కించుకున్నందుకు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల యజమాన్యం శంకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతి ఒక్కరు ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని నూతన ఆవిష్కరణలు చేస్తూ అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా.లోకనాథరావు, వైస్‌ప్రిన్సిపాల్ డా.పీ.శ్రీనివాసరావు, అకామీక్ డీన్ ఎండి. హమీద్‌పాషా, ఈఈఈ హెచ్‌వోడి రజినికుమార్, విజేతలకు సర్టిఫికెట్లను అందించారు.

## కుక్కల దాడిలో గొర్రెలు చనిపోయిన బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

నెక్కొండ, అక్టోబర్ 15, ప్రభాతవార్త



మండలంలోని పెద్దకోర్పోలు గ్రామంలో శనివారం ఉదయం గోవింద్ కొమురయ్య మందపై కుక్కలు దాడి చేయడంతో ఐదు గొర్రె పిల్లలు, రెండు గొర్రెలు చనిపోయాయని దాదాపు ముప్పై వేల రూపాయల నష్టం జరిగిందని బాదితుడు కొమురయ్య వివరించారు. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపిఎస్ మండల నాయకులు దయ్యాల ఐలయ్య మాట్లాడుతూ క్కుల దాడిలో మరణించిన గొర్రెలను ఇన్సూరెన్స్‌తో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం బాదిత కుటుంబానికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దయ్యాల వెంకన్న, బుడిగొండ కొమురయ్య, దయ్యాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త



విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే చదువులతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని నర్సంపేట ఐసిడిఎస్ సీడీపీవో రాధిక అన్నారు. గ్లోబల్ హ్యాండ్ వాష్‌డేను పురస్కరించుకొని మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఈ వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడి, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే హ్యాండ్‌వాష్‌పై అవగాహన కల్పించారు. ఆరోగ్యం, పరిశుభ్రతపై 9 రకాల అంశాలను విద్యార్థులతో చేయించారు. సీడీపీవో మాట్లాడుతూ అపరిశుభ్రత అనారోగ్యాలకు కారణం అవుతుందన్నారు. దీనిపై విద్యార్థులు అవగాహన పెంచుకొని సంపూర్ణఆరోగ్యవంతులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంలు సరళ, ఈర్య, సూపర్‌వైజర్లు మంజుల, రాథ, ఉపాధ్యాయులు అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతంలో వెంచర్... తస్మాత్ జాగ్రత్త

నర్సంపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణం దినదినాభివృద్ధి చెందుతుండటంతో పల్లె ప్రాంతాలకు చెందిన వారు పట్టణంలో ఫ్లాటు ఉండాలనే కోరికతో ఎగబడి ఫ్లాట్లు కొంటున్న క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను కొనుగోలు చేసి వెంచర్లు చేసి ప్లాట్లు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో ఈ వెంచర్లు కాల్వకట్టలు, చెరువు శిఖం భూములతో పాటు లోతట్టు ప్రాంతాల్లో వెలుస్తున్నాయి. అయితే మున్సిపల్ అధికారులు, పాలకవర్గ సభ్యులు వెంచర్లకు అనుమతి ఇవ్వాలంటే ఈ ప్రదేశం ఫ్లాట్లు కొనుగోలు చేసి ఇల్లు కట్టుకోవడానికి అనువైన ప్రదేశమా కాదా అని గుర్తించాల్సి ఉంటుంది. కాని ఇష్టారాజ్యంగా అనుమతులిస్తుండటంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తాజాగా అంగడి ఏరియా, మాధన్నపేట కాల్వ కట్టను ఆనుకొని ఉన్న పటేల్‌నగర్ లోతట్టు ప్రాంతం సర్వే నెంబర్ 46లో రెండు ఎకరాల లోతట్టు ప్రాంతంలో రియల్ ఎస్టేట్ గ్యాంగ్ ప్లాట్లు చేసి విక్రయించడానికి అనుమతులు తీసుకుంది. ఈ ప్రదేశంలో ఎలాంటి వసతులు కల్పించకుండానే ప్లాట్లు చేసి విక్రయించాలని యత్నిస్తున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి పట్టణంలో ప్లాట్లు ఉంటే సరిపోతుందన్న సంబరంతో కొనుగోలు చేస్తున్నారే తప్పా భవిష్యత్‌లో ఎదురయ్యే సమస్యలను గుర్తించడం లేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాత్రం గ్రామీణ ప్రాంతవాసుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని మాయమాటలు చెప్పి ప్లాట్లను అంటకడుతున్నారు. మొదట ఎంతో సంతోషంగా ప్లాటు కొనుక్కున్న వారు ఇళ్లు కట్టుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారు. పటేల్‌నగర్ వెంచర్ లోతట్టు ప్రాంతంలో ఉండటం వల్ల ఇక్కడ ప్లాటు కొనుగోలు చేస్తే భవిష్యత్‌లో ఇబ్బందులు పడే అవకాశాలు ఉంటాయని పలువురు గ్రహిస్తున్నారు. ఈ ప్రాంతం మాధన్నపేట చెరువు పెద్ద కాల్వ ఆయకట్టు అయినందున భవిష్యత్‌లో మాదన్నపేట చెరువుకు అనుకోని ప్రమాదం ఏమైనా జరిగితే మొదట పటేల్‌నగర్ ఏరియాతో పాటు ఇతర లోతట్టు ప్రాంతాల వాసులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుంది. ఇందుకోసం ప్లాట్లు కొనుగోలు చేసే వారు తమ భిష్యత్‌ను అలోచించుకొని ప్లాట్లు కొనుగోలు చేసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. అధికారులు, పాలకవర్గ సభ్యులు సైతం ఇష్టారాజ్యంగా అనుమతులు ఇవ్వడం సరికాదని పలువురు విమర్శిస్తున్నారు. ఇక్కడ ప్లాటు కొంటే కొంపమునిగినట్లు అవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ

నల్లబెల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

కృషి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎన్ఆర్ఐ బోంపెల్లి సతీష్ మయూరి దంపతులు మండలంలోని కొండాపూర్ మండల పరిషత్ యూపిఎస్ పాఠశాలకు 60వేల రూపాయల విలువగల గ్రంథాలయ పుస్తకాలు, చార్జీలను శనివారం అందించారు. స్థానిక తహసీల్దార్ గూబ తిరుపతమ్మ రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కృషిఫౌండేషన్ కోఆర్డినేటర్




పొనుగంటి సత్యనారాయణ చేతుల మీదుగా విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలను బహూకరించారు. ఈ సహకారానికి ముందున్న కోఆర్డినేటర్ సత్యనారాయణను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఉపసర్పంచ్ మన్మోహన్‌రెడ్డి, కొండాపూర్ ప్రధానోపాధ్యాయులు కిషన్, తెలంగాణ పిఆర్‌టియు నల్లబెల్లి మండల అధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్, ఉపాధ్యాయులు నాగరాజు, కృష్ణ, జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మాయిలు సైబర్ క్రైం పై అవగాహన కలిగి ఉండాలి

### --- ములుగు ఏఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

*ములుగు టౌన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

జిల్లా కేంద్రంలోని మహర్షి విద్యాసంస్థల్లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సైబర్ క్రైం నేరాలపై కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ములుగ ఏఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్, ములుగు సీఐ రవిందర్ హాజరుకాగా ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య సైబర్ క్రైం అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా ట్విట్టర్ ,ఫేస్‌బుక్, స్నాప్‌చాట్ వాట్సాప్‌లలో తెలియకుండానే మన సమాచారాన్ని తెలుసుకుని ఫోన్ హ్యాక్ చేసి ఆర్థికంగా,మానసికంగా వేధిస్తున్నారని పేర్కొన్నారు .ముఖ్యంగా అమ్మాయిలు పరిచయం లేని వ్యక్తులతో ఓటీపీ గానీ, ఫోటోస్ కానీ షేర్ చేయకూడదని తెలిపారు.ఎవరైనా మానసికంగా,శారీరకంగా వేధిస్తే ముందుగా తల్లిదండ్రులకు, లేదా పోలీస్‌లకు తెలియజేయాలని, అమ్మాయిలు ఫోన్ వాడేటపుడు అతి జాగ్రత్తగా వాడాలని అన్నారు. అనంతరం కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి మాట్లాడుతూ సైబర్ క్రైం పై కళాశాల విద్యార్థులకు అమూల్యమైన సందేశం అందించారని కొడియాడారు. అనంతరం హాజరైన అతిథులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మౌనిక, సైబర్ క్రైం టీం సభ్యులు కృష్ణం రాజు, దివ్య, ఏఎస్ఐ రామకృష్ణయ్య, ప్రిన్సిపాల్ సంజయ్ కుమార్, బాలాజీ స్కూల్ అద్యాపకులు సుధాకర్, శాంతకుమార్, సుమన్, రజిత, కళావతి, పాల్గొన్నారు.



# జవహర్‌నగర్ పాఠశాలలో ఉపాధ్యాయుడి ఔదార్యం

### విద్యార్థులకు టై, బెల్టులు, బ్యాడ్జ్ అందజేత
### హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని
### శ్రీనివాస్‌ను అభినందించిన డీఈఓ,సర్పంచ్,ఎంఈఓ

*వెంకటాపూర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని జవహర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాస్ విద్యార్థులకు తనవంతుగా టై, బెల్టులు, బ్యాడ్జెస్ అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు. పాఠశాలలో చదువుతున్న 40 మంది విద్యార్థులకు తన స్వంత ఖర్చులతో రూ. 4 వేలు విలువ చేసే టై, బెల్టులు, బ్యాడ్జ్‌లు అందజేశారు. పేరెంట్స్, టీచర్ మీటింగ్ శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా విద్యా శాఖాధికారి జి. పాణిని. గ్రామ సర్పంచ్ శనిగరపు రమ ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా విద్యార్థులకు టై, బెల్టులు, బ్యాడ్జెస్‌ను అందించారు. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ప్రదర్శించిన ఔదార్యాన్ని డీఈఓ, సర్పంచ్, ఎంఈఓ శ్రీనివాస్ అభినందించారు. ఈ సమావేశంలో హె.ఎం సునంద అధ్యక్షతన ఎఫ్ఎల్ఎన్, ఎంఓఎంబి, ఎండిఎం పై ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు చర్చించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థుల తల్లి దండ్రులు తమ పిల్లలను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపించాలని తెలిపారు. అలాగే తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చే యాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సమావేశంలో ఎస్.ఎం.సి చైర్మ న్ సుహాసిని, ఉపాధ్యాయులు ప్రణిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సిపిఎస్ ఉద్యోగులు చలో హైదరాబాద్ కు తరలిరావాలి

### -- తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా కమిటీ పిలుపు

*ములుగు టౌన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సీపీఎస్ ఉద్యోగుల కొరకై నేషనల్ ఓల్డ్ పెన్షన్ రెస్టోరేషన్ యునైటెడ్ ఫ్రంట్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంయుక్తంగా గత వారం రోజులుగా జరుగుతున్న బస్‌యాత్ర కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కొనసాగనున్న బస్‌యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు గొల్లగట్టు సంజీవ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న హైదరాబాద్ కు చేరుకుంటున్న సందర్భంగా ప్రతి ఒక్క సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు తన సమస్యగా భావించి అసెంబ్లీ ఎదురుగా ఘన్‌పార్క్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద యాత్రకు స్వాగతం పలకాలని అన్నారు.ఈ యాత్రకు ముఖ్యభూమిక పోషిస్తున్న తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చిలగాని సంపత్, కుమారస్వామిల పిలుపు మేరకు సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మడుగూరి నాగేశ్వర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరం రవికాంత్, పట్టణ అధ్యక్షుడు కలాలి మొగిలి, జిల్లా మహిళా చైర్‌పర్స న్ శకుంతల, పంచాయితీ సూపరింటెండెంట్ వసంతరావు, జిల్లా పరిషత్ పంచాయితీ రాజ్ సూపరింటెండెంట్ సుధాకర్, వినాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# బరిగలపల్లి పాఠశాలలో ఘనంగా కలాం జయంతి

*ములుగు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :*

ములుగు మండలంలోని బరిగలాని పల్లె ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న, సహచర ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్ అధ్యర్యంలో పీటి మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో భారతదేశం మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఏపిజె అబ్దుల్ కలాం జయంతిని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న మాట్లాడుతూ అబ్దుల్ కలాం తమిళనాడులోని రామేశ్వరం లో జన్మించాడని, చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాడని, పేపర్ బాయ్‌గా పనిచేస్తూ ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకు ఎదిగిన గొప్ప విజ్ఞానవంతుడని, శాస్త్రవేత్తగా, మిస్సైల్ పితామహుడుగా పేరు గడించారని, భారత రాష్ట్రపతిగా సేవలందించారని తెలిపారు. ఒక మంచి పుస్తకం 100 మంది స్నేహితులతో సమానమని, ఆయన జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



# ములుగు వార్త

# వ్యక్తిగత శుభ్రతతోనే మేలు

### జెడ్‌పిటీసి పాయం రమణ

*వెంకటాపురం(నూగూరు),అక్టోబర్15,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అంగన్‌వాడీకేంద్రల్లో ఐసిడిఎస్ అద్వర్యంలో



శనివారం నాడు గ్లోబల్ హ్యాండ్‌వాషింగ్‌డే ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జెడ్‌పిటీసి పాయం రమణ హాజరైయ్యారు ఈసందర్భంగా మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతోనే వ్యాదులు దూరం పెట్టవచ్చు అని తరుచూ చేతులను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా తోంబై శాతం వ్యాదులు అరికట్టడంతోపాటు శ్వాశ,ఉదర సంబందిత వ్యాదులు నివారించవచ్చు అన్నారు.అనంతరం చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన కలిగే ప్రయోజనాలు విద్యార్దులకు వివరించారు ఈకార్యక్రమంలో సర్పంచ్ పూనెం శ్రీదేవి,సిడిపివో ముత్తమ్మ,సూపర్‌వైజర్ పుష్పలత, అంగన్‌వాడి టీచర్ మీనా తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

*జఫర్‌గడ్, అక్టోబరు 15, ప్రభాతవార్త:*

లయన్స్‌క్లబ్ 320సీ హన్మకొండ ట్రై సిటి ఆర్థికసహకారంతో మండలంలోని కోనాయిచలం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సురేష్‌బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో యస్వీడిసీ లయన్ వెంకట్‌రెడ్డి,



సహసి క్లబ్ ఉపాధ్యక్షురాలు లీల, ట్రైసిటి క్లబ్ అధ్యక్షులు లయన జి.వాసుదేవ్, లయన్స్‌క్లబ్ రీజినల్ చైర్మన్ లయన్ కటంగూరి రాంగోపాల్‌రెడ్డి, జోనల్ చైర్మన్ లయన్ బొమ్మినేని నరసింహారెడ్డి, పాఠశాల విద్యార్థులకు పదివేల రూపాయల విలువగల బ్యాగులను ఉచితంగా అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సురేష్‌బాబు, పాఠశాల యాజమాన్య కమిటీచైర్మన్ జోగు అనిల్ వారిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కోరుకొప్పుల రాజు, రాజమౌళి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా యువజన వ్యతిరేక విధానాలపై యువత ఉద్యమించాలి

*పాలకుర్తి, అక్టోబరు 15, ప్రభాతవార్త:*

ప్రజా వ్యతిరేక విధానాలపై యువత ఉద్యమించాలని డీవైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు చిట్యాల సోమన్న అనానరు. శనివారం మండలకేంద్రంలోని ఐలమ్మ స్మారక భవనంలో డివైఎఫ్ఐ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు ప్రతీ సంవత్సరం రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినకం వాటిని విస్మరించిందన్నారు. పాలకులు అవలంభిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం డీవైఎఫ్ఐ గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

# గార్లకు బయలు దేరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేట వెంకన్న

**గార్ల, అక్టోబర్15 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మర్రిగూడెం సమీపాన వెలసిన వేట వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలను వైభవంగా ముగించుకొని శ్రీదేవి, భూదేవి సమేత వేట వెంకన్న శనివారం సాయంత్రం గార్లకు బయలుదేరారు. కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా వెలసిన వేట వెంకటేశ్వర స్వామికి తిరుమల తిరుపతిలో ఏడుకొండల వెంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలు ముగిసిన అనంతరం మర్రిగూడెంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వర స్వామికి వారం రోజుల పాటు ఘనంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. ఈయేడాది దేవాదాయ ధర్మదాయశాఖ ఆద్వర్యంలో ఈనెల8వ తేది నుండి 14వ తేదివరకు వారం రోజుల పాటు అంగరంగ వైభవంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరిగాయి. కళ్యాణం, తెప్పోత్సవం ఘట్టాలు బ్రహ్మోత్సవాలలో ప్రధానమైనవి భక్తులు రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చి దర్శించుకొని తిలకించి మొక్కులు చెల్లించుకొని ఆనందోత్సవాలతో తిరిగి బయలు దేరుతారు. కళ్యాణం, హనుమంత వాహన సేవ, గరుడవాహన సేవ, హంసవాహన సేవ, పార్వేట అశ్వవాహన సేవ, దోపోత్సవం, కోనేటిలో శ్రీసుదర్శన చక్రస్నానం, శ్రీపుష్పయాగం, పన్నేండు సేవలు ఘనంగా ముగించుకున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి పూలమాలలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో సన్నాయి మేళతాలాలు, అర్చకుల వేదమంత్రోత్సరణాలు, గోవిందా గోవిందా.... గోవిందా.. హరిగోవిందా.. వెంకటరమణ గోవిందా... అంటు భక్తుల నామస్మరణాలతో మర్రిగూడెం ఆలయం నుండి భక్తిగా సాగనంపారు. గార్ల మండల కేంద్రంలోని పురవీధులలో స్వాగతిస్తు ప్రతి ఇంటి నుండి స్వామి వారికి ప్రత్యేక హారతులు, కానుకలు సమర్పించగా స్థానిక ఆలయానికి చేరుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి నందనం కవిత, ఆలయకమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, సర్పంచ్‌లు అజ్మీర బన్సిలాల్, భూక్యబుజ్జి, ఉపాద్యక్షులు బూడిదరాణి, ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్, కార్యవర్గసభ్యులు మేకల వెంకటేశ్వర్లు, మల్లం పరీక్షన్ నరేందర్, ప్రముఖులు పుల్లఖండం రమేష్‌బాబు, భూక్యరాములు, టిటిడి ప్రచారమండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, పర్చూరి కుటుంబరావు,అర్చకులు రామాయణం రామాచార్యులు,యాదగిరిస్వామి, సనత్‌కుమారచార్యులు, శ్రీనివాసామూర్తి, వెంకటరామస్వామి, సాయిఫణీంద్రస్వామి, శేషస్వామి, మధుస్వామి, గోవిందాస్వామి, అచ్యుతానందాస్వామి, భక్తులు, పర్చూరి కనకలక్ష్మి, పుల్లఖండం కవిత, కరంలక్ష్మి, తదితరులురున్నారు.





# ఆల్టిట్యూడ్ పాఠశాలలో మాక్ ఎలక్షన్స్

**ఎల్కతుర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ఆల్టిట్యూడ్ పాఠశాలలో విద్యార్థులచే నమూనా ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ విద్యార్థులలోనాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి భారతదేశంలో ఎన్నిక ప్రక్రియ ఏవిధంగా జరుగుతుందనే విషయాన్ని కన్నులకు కట్టినట్లుగా విద్యార్థులకు చూపించడానికి మాక్ ఎలక్షన్ ప్రక్రియను నిర్వహించినట్లు వారు తెలిపారు. ఓటు హక్కుపై అవగాహణ కల్పించి ప్రజాస్వామ్యంలో ఉన్న ఓటు విలువను విద్యార్థులకు తెలియజేశామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. ప్రవీణ్ కమీషనర్‌గా ప్రొసిడింగ్ ఆఫీసర్లుగా రాజు, మొగిళి, పోలింగ్ ఆఫీసర్లుగా సుమలత, స్నేహశీల, ఆశా బేగం, తిరుపతి విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు పాటుపడాలి

## ములుగు డీ.ఈ.ఓ జి. పాణిని




**వెంకటాపూర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**
విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ములుగు జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని అన్నారు. జవహర్‌నగర్ మాడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ తాబెటి కరుణాకర్ అధ్యక్షతన శనివారం పేరెంట్స్ టీచర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. మాడల్ స్కూల్‌లో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతి రోజు సమయపాలన పాటించాలని, అంకిత భావంతో విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో సరైన సమయంలో బస్సు సౌకర్యం లేకపోవడంతో పిల్లలు ఇబ్బందిపడుతున్నారని తల్లిదండ్రులు డీఈఓ దష్టికి తీసుకుపోగా బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ సామల శ్రీనివాస్, ఎస్.ఎం.సి చైర్మన్ బేతి సతీష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంజీఎంలో రోగులకు పెట్టే ఆహారం పట్ల నిర్లక్ష్యం

## వరంగల్ జిల్లా కలెక్టర్‌కి బీఎస్పీ వినతి పత్రం

**పోచమ్మమైదాన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ జిల్లాలోని ఉత్తర తెలంగాణకే తలమానికమైన ఎంజీఎం ఆస్పత్రిలో వివిధ అనారోగ్యాలతో చికిత్స పొందుతున్న నిరుపేద రోగుల పట్ల నిర్లక్ష్యం ఎందుకో తెలియదు. రోగులకు ఫుడ్ ఇంచార్జ్‌లు పెడుతున్న ఆహారం నాణ్యత లేకుండా ఉడికి ఉడకని అన్నం నీళ్ళ చారుపెట్టి ఇంకా అనారోగ్యాలకు గురిచేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద రెండవ గాంధీ ఆస్పత్రి అందులో రోగులకు సరియైన అన్నం పెట్టకపోవడం చాలా దయనీయం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఖండిస్తున్నామని బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడు జన్ను భరత్, వరంగల్ జిల్లా తూర్పు మహిళా కన్వీనర్ సోమలక్ష్మి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ బి. గోపికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వనం మహేందర్, తూర్పు నియోజకవర్గ మహిళా కన్వీనర్ సోమలక్ష్మి తూర్పు ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్‌లు పాల్గొన్నారు.



# గ్రూప్ వన్ పరీక్ష నిర్వాహణకు పూర్తి ఏర్పాటు



కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (టీఎస్‌పీఎస్సీ) ద్వారా ఈ నెల 16న నిర్వహించనున్న గ్రూప్ వన్ పరీక్షలకు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. శనివారం గ్రూప్ వన్ ప్రిలీమ్స్‌పై కలెక్టర్ తన ఛాంబర్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్మకొండ జిల్లాలో 21024 మంది అభ్యర్థులు హాజరవుతారని అన్నారు. అభ్యర్థుల కోసం 49 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 49 మంది చీఫ్ సూరిడెంట్లు, 15మంది లైసన్ ఆఫీసర్లు, 49 అసిస్టెంట్ లైజన్ ఆఫీసర్లను ఫ్లైయింగ్ స్కాడ్‌లను నియమించామని వివరించారు. ముఖ్య పర్యవేక్షణ అధికారి గదులతో పాటు పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమరాలను కలెక్టర్ స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. అభ్యర్థులు ఉదయం 8.30 గంటల నుంచి 10.15 గంటల వరకు సెంటర్లకు చేరుకునేందుకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ఆ తర్వాత తలుపులు మూసివేస్తారని, అనుమతించేది లేదన్నారు. అభ్యర్థులు త్వరితగతిన సెంటర్లకు చేరుకోవాలని, ఆలస్యంగా వచ్చి ఇబ్బందులకు గురి కావద్దన్నారు. పరీక్ష ఫ్యాడ్‌లో, మొబైల్‌ఫోన్‌లను, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించేది లేదన్నారు. పరీక్షా కేంద్రాలకు హాల్‌టిక్కెల్‌తో పాటు ఆధార్, పాన్, ఓటర్ ఐడి తదితర ప్రభుత్వం చేసిన ఏదైనా ఒక ఒరిజనల్ ఐడి కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్నుతో రాయాల్సి ఉంటుందని పరీక్ష హాజరయ్యే అభ్యర్థులు బయోమెట్రిక్ విధానం అమలు చేస్తున్నామని అన్నారు. 10.30గంటల నుంచి 1గంటల వరకు నిర్వహించే పరీక్షలో హాల్‌టిక్కెట్‌పై ఫోటో ఉండాలని ఒక వేళ లేకపోతే గెజిటెడ్ సైన్‌తో అనుమతించబడుతుందని పరీక్ష పూర్తయ్యాక జబాబు పత్రాలు తీసుకెళ్లడానికి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసిందన్నారు. ట్రాఫిక్ సమస్యలు తెలత్తకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.

# బాధిత కుటుంబానికి మాజీ ఎంపి పరామర్శ

**రాయపర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



రాయపర్తి మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉద్యమకారుడు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పరామర్శించారు. అనంతరం కొత్తూరు గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు వీరగందం నర్సింగరావు గత కొంత కాలంగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించి బాగోగులు అడిగి తెలుసుకుంటుండగా ఆయన పరామర్శించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వరంగల్ కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్‌రెడ్డి, కర్ర రవీందర్‌రెడ్డి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, స్థానిక సర్పంచ్‌లు చెడుపాక కుమారస్వామి, కందికట్ల స్వామి, ఉపసర్పంచ్ కన్నకంటి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు డైరెక్టర్ సంది వంశీధర్‌రెడ్డి, భూక్య జగన్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలకు పంటలలో నిలిచిన వర్షం నీరు

నడికూడ,ప్రభాతవార్త: ప్రస్తుతం పడుతున్న అదిక వర్షాలతో రైతులు అవస్థలు పడుతున్నారు. గత సంవత్సరం నుండి కూడా అకాల అదిక వర్షాలు రైతులకు శాపంగానే మారుతున్నాయి. రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టిన తర్వాత పంటలు చేతికచ్చే సమయంలో అదిక వర్షాలు రైతులను నష్టాలపాలు చేస్తున్నాయి. నడికూడ మండలంలో శుక్రవారం రాత్రి పడిన వర్షాలకు పంటలలో నీరు నిలిచాయి. దీంతో ప్రత్తి, మిర్చి పంటలు పాడయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు.తెగుళ్ళ బారిన పడి అదిక పెట్టుబడులు పెట్టాల్సివస్తుంది. ప్రత్తి పంటలు కూడా జాలుపడి పత్తి కాయలు మురిగి పంట దిగుబడి సరిగా రాక పెట్టుబడులు నష్టపోయే పరిస్థితి వస్తుంది. నడికూడ మండల పరిదిలో ఎక్కువగా పత్తి మిరప మక్క పసుపు వరి పంటలు పండిస్తారు ప్రస్తుతం పడుతున్న వర్షాల ప్రభావం ఎక్కువగా ప్రత్తి రైతుల మీద పడుతుంది. పంట చేతికందే సమయంలో చేను మీద పగిలి ఉన్న ప్రత్తి బుగ్గలు వర్షం నీటికి నల్లబడిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. చెట్టు కింద కొమ్మలకు ఉన్న ప్రత్తి కాయలు మురిగిపోతున్నాయని ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరంలో కూడా నడికూడ మండల పరిదిలో పడిన అకాల వర ్షంతో మిర్చి రైతులు పూర్తిగా నష్టపోవాల్సి వచ్చింది.అపుడు తెచ్చిన అప్పులు ఇప్పటికీ తీర్చలేకపోయామని ప్రభుత్వం ద్వారా ఎలాంటి సాయం అందలేదని మళ్ళీ బ్యాంకుల్లో ఫైనాన్స్ కంపనీలలో బంగారం తాకట్టుపెట్టి పెట్టుబడులు పెట్టామని ఈ సారి కూడా అధిక వర్షాల కారణంగా నష్టపోతున్నామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గుర్తించి రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.









# పోస్టాఫీస్ కూడలి దుర్గంధ భరితం

## పట్టించుకొని బల్దియా అధికారులు

పోచమ్మమైదాన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ పోస్టాఫీస్ సెంటర్ కూడలి వద్ద గతంలో ఉన్నమున్సిపల్ దుకాణ సముదాయం కూల్చివేతతో ఏర్పడిన ఖాళీ స్థలంలో వర్షంతో నిలిచిన మురుగునీరు దానికి తోడుచెత్తా చెదారంతో నిండి దుర్గంధ భరితమైన వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాల కారణంగా ఆ ఖాళీ స్థలం బురదమయం అవడంతో దోమలు, క్రిమి కీటకాలతో పాదాచారులు, స్థానికులు ఆ ఖాళీ స్థలం ప్రక్కన ఉన్న పూల దుకాణాల వారు అక్కడ ఉన్న చిరు వ్యాపారం చేసుకొనే చిరు వ్యాపారులు దుర్వాసన భరించలేక పోతున్నామని వారుతీవ్రంగా అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా స్థలం ఎదురుగా మున్సిపల్ కార్యాలయం ఉన్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ జనావాసాల మధ్య ఉన్న పారిశుధ్య సమస్యను పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఖాళీ స్థలాన్ని శుభ్రం చేయించి, బ్లీచింగ్ పౌడర్ దుర్గంధం సమస్యను పరిష్కరించాలని వ్యాపారులు, ప్రజలు కోరుతున్నారు.



# ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన కార్పోరేటర్ జోషి

పోచమ్మమైదాన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 13వ డివిజన్‌లోని మాసుమ్ అలీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యా యునీ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పోరేటర్ సురేష్ కుమార్ జోషి విచ్చేసి సమావేశాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని వసతుల బలోపేతం కోసం తీసుకోబోయే చర్యల గురించి తల్లిదండ్రులకు వివరించారు. అదేవిధంగా విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పిల్లలకు అందించే భోజనం విషయంలో నాణ్యత తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు డివిజన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రగతిలో గుర్తించిన సమస్యలను త్వరగా పరిష్కరించండి

## నగర మేయర్ గుండు సుధారాణి, కమీషనర్ పి.ప్రావీణ్య

## అభివృద్ధి పనుల పురోగతిని అధికారులతో సమీక్ష



పోచమ్మమైదాన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగరంలో గతంలో నిర్వహించినటువంటి పట్టణ ప్రగతి కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని నగర మేయర్ గుండు సుధారాణి కమీషనర్ ప్రావీణ్యలు అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యంలో శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పట్టణ ప్రగతి, సాధారణ నిధుల క్రింద గత 4 విడతలలో పట్టణ ప్రగతి పనులు, నగర బాట పనుల పురోగతి, తదితర అంశాలపై నియోజకవర్గాల వారీగా అధికారులతో కూలంకుషంగా సమీక్షించి వేగవంతంగా చేయుటకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర బాట కార్యక్రమంలో గుర్తించి కొనసాగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. 4వ విడత పట్టణ ప్రగతి కార్యక్రమంలో గుర్తించిన అభివృద్ధి పనులు శానిటేషన్, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, రెవెన్యూ పన్ను, ఆరోగ్య హార్టీకల్చర్‌లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వరంగల్ నగర వ్యాప్తంగా రోజువారీ మంచినీటి సరఫరాలో అంతరాయం జరగకుండా చూడాలని, మంచినీటి పైపుల లీకేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పైపులైన్ల రెస్టోరేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. వన్ టైం స్కీం ఈ నెల 31తో ముగిస్తున్నందున పన్ను చెల్లింపు దారులతో ముఖ్యంగా బడా బకాయిదారుల్లో చైతన్యం కల్పించి 100% పన్ను వసూలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర సిపి వెంకన్న, డీసీలు జోనా, శ్రీనివాస్ రెడ్డి, ఈఈలు శ్రీనివాసరావు, సంజయ్, రాజయ్య, బీఎల్ శ్రీనివాసరావు, పబ్లిక్ హెల్త్ ఈఈ రాజ్ కుమార్ డీఈ శ్రీనాథ్ రెడ్డి, డీఈలు రవి కిరణ్, రవి కుమార్, సంతోష్ బాబు,సారంగం, పాల్గొన్నారు.

# మేము ఎట్లా బ్రతకాలి.. 30 ఏండ్ల నుంచి డబ్బాలు పెట్టుకున్నాం..

## రోడ్డు వెడల్పుతో మా బతుకులు ఆగమాయేనా...?



ఎల్కతుర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గత 30 సంవత్సరాల నుంచి బస్టాండ్ సమీపంలో చిన్న కొట్టులాంటివి ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న క్రమంలో ఎన్‌ఎచ్ 563 నేషనల్ హైవే రోడ్డు, బైపాస్ డబుల్ రోడ్డు పోవడం వల్ల ఎల్కతుర్తి నేషనల్ హైవే ఏర్పాటు చేయడం వల్ల రోడ్డుమీద బతికే చిన్నకుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని బ్రతుకున్నాం ఈ క్రమంలో రోడ్డు మీద పడే అవకాశాలున్నాయని మంగలిషాపు యజమానులు కుమార్, ప్రవీణ్ రమేష్ వేణు మొదలగు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పండ్ల వ్యాపారులు ఇడ్లీ వ్యాపారులు ఛాయా వ్యాపారం పూల వ్యాపారులు, పాన్‌షాప్ వ్యాపారులు, ఇడ్లీ వ్యాపారులు మొదలు కొని బస్టాండ్ ముందు ఉన్న రోడ్ సైడ్‌లో ఉన్న చిన్న చిన్న పాన్‌షాప్‌లు ఏర్పాటు చేసుకొని కుటుంబాలను సాదుకున్న క్రమంలో ఈ రోజు నేషనల్ హైవే ఏర్పాటు చేసిన క్రమంలో మా బతుకులపై మన్ను పోయద్దని మాకు న్యాయం చేయాలని మేము ఎట్లా బ్రతకాలి మా పిల్లల చదువులు ఎట్లా అనే బాధతో ఉన్నామని పత్రికతో వివరించారు. రోడ్ సైడ్ ఏర్పాటు చేసుకున్న డబ్బాలు తీసేల్సి వస్తే మా బతుకులు ఆగమయ్యే పరిస్థితులు ఉన్నాయని ప్రభుత్వాలను వేడుకుంటున్నామని మాకు న్యాయం చేసి దుకాణ సముదాయాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కుటీర పరిశ్రమల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వద్దు

## హెచ్ఎం సాల్మన్ రాజ్

ఎల్కతుర్తి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని దామెర గ్రామంలో ఎంపీహెచ్ఎస్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు సంబంధించిన విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో హెడ్‌మాస్టర్ సాల్మన్ రాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల పట్ల ప్రైమరీ స్టేజిలోనే విద్యార్థులతో తల్లిదండ్రులు మమేకాన్ని ఏర్పాటు చేసుకొని రోజు కేవలం 20 నిమిషాలు మాత్రమే కేటాయించి ఉదయం సాయంకాలం 20 నిమిషాలు చదివించినట్లయితే అప్పర్ స్టేజిలో విజ్ఞానవంతులుగా అవుతారని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మన్ సాతూరి కిష్టయ్య హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన వేడి వేడి భోజనాన్ని అందించాలని అధ్యాపకులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని ఈసందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్ ఏ.పుష్పలత, జి. సరోజన, ఎస్ విజయ, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.






## నేడు డిజిటల్ బ్యాంకింగ్‌సేవలను పర్యవేక్షించనున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**జనగామ, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా



ఆయన మాట్లాడుతూ దేశంలో 75డిజిటల్ బ్యాంకింగ్‌సేవలను ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీలో ప్రారంభిస్తారని, తెలంగాణలో జనగామ, సిరిసిల్ల, ఖమ్మం జిల్లాలకు స్థానం లభించిందని, ఈసందర్భంగా నేడు (ఆదివారం) జనగామ పట్టణంలోని మున్సిపాలిటీ ఆవరణలో ఉన్న ఎస్‌బీఐ బ్రాంచ్‌కు డిజిటల్ సేవలు వీక్షించడానికి ఉదయం 10గంటలకు కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జి.కిషన్‌రెడ్డి విచ్చేస్తున్నారని, కార్యకర్తలు, నాయకులు హాజరుకావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, రమేష్, సోషల్‌మీడియా నాయకులు దండు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్ దళితమోర్చ పట్టణ అధ్యక్షులు తోకల హరీష్, క్రాంతి పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి ఆర్థికసాయం

### మార్కెట్‌కమిటీ డైరెక్టర్ ఋషిగంపల ఆంజనేయులుగౌడ్

**జనగామ టౌన్, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

రాజరాజేశ్వరి వృద్ధాశ్రమం పరిస్థితి స్థితిగతులపై ఆర్థికసహకారం



అందించాల్సిందిగా జనగామ అమ్మఫౌండేషన్ పిలుపుమేరకు స్పందించిన జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఋషిగంపల ఆంజనేయులు ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా ఋషిగంపల ఆంజనేయులుగౌడ్ అమ్మ ఫౌండేషన్ పిలుపుమేరకు రాజరాజేశ్వరి వృద్ధాశ్రమానికి రూ.5వేలు ఆర్థికసాయం అందించడంతోపాటు పదిరోజులకు సరిపడా కూరగాయలు అందించి తన గొప్ప మానవత్వాన్ని చాటుకున్నందున ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్యసలహాదారులు వంగభీమ్‌రాజ్ అభినందించారు. కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు సల్ల మహేష్, అంబాల శివనాథ్‌గౌడ్, చాడ బబ్లు , పులిగిల్ల శ్రీకాంత్, చింతకింది రవీందర్ పాల్గొన్నారు.

## కొండెంగ దాడినుంచి ప్రజల ప్రాణాలను కాపాడండి

**బచ్చన్నపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

గత రెండు నెలల కాలం చిన్నరామన్‌చర్ల గ్రామంలో కొండెంగ పిచ్చిచేష్టలు చేస్తూ వాహనదారులపై వృద్దులపై పిల్లలపైన దూకుతూ నానా భీభత్సం సృష్టిస్తుంది. శుక్రవారం ఇద్దరు వృద్ధులపై పడి వారిని కిందపడేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. చేతలో కర్ర లేకుండా నడవాలంటే ప్రజలు జంకుతున్నారని, తక్షణం అటవీశాఖ అధికారులు స్పందించి చిన్నరామన్‌చర్ల గ్రామంలో కొండెంగను పట్టుకెళ్లాలని సీపీఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గొల్లపల్లి బాపురెడ్డి తెలిపారు.

## భూసమస్యను పరిష్కరించాలని రైతుల ఆందోళన

**బచ్చన్నపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

సంవత్సరాల తరబడిగా పట్టా ఉండబడి ధరణి పాస్‌పుస్తకాలు పొందినప్పటికీ ప్రస్తుతం సర్వే నంబరు తప్పు అని అట్టి భూమిపై కొనుగోలు చేసిన మరో రియల్ వ్యాపారి మధ్య వివాదానికి దారితీసిన సంఘటన మండలంలోని ఇటికాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బోడ రాజమల్లయ్య పలువురు మాట్లాడుతూ ఇటుకాలపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 68 లో ఎనిమిది మంది రైతుల పేరిట 4.25ఎకరాల భూమి ఉందన్నారు. ఈ భూమిపై గత కొన్నేళ్లుగా ప్రభుత్వ పట్టాలు పొంది ప్రస్తుతం ధరణి పట్టాపాస్ బుక్కులు కలిగి ఉన్నామన్నారు. ఇటీవల తమ పక్కనేగల సర్వేనంబర్ 143లోను నాలుగు ఎకరాల భూమిని పట్టాదారుల నుంచి కొనుగోలు చేసిన ఓ రియల్ వ్యాపారి 68సర్వేనంబర్ 143అని వివాదానికి తెరలేపారన్నారు. ఇట్టి విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఇరువురి ధరణి పట్టాల పాసుబుక్కులను చూపించారు. దీంతో రైతులు రియల్ వ్యాపారి రాజీకి వచ్చి ఏఏ సర్వే నంబర్లలో ఎవరున్నారని సర్వేయర్ ద్వారా తేల్చుకుంటామని ఒప్పందానికి వచ్చారు. శనివారం ఇట్టి భూమిపై కొలతలు వేస్తున్న క్రమంలో రైతులు ఆందోళనకు దిగారు. ఇట్టి భూవివాదంను తేల్చవలసింది సర్వేయర్ అధికారులపైనే ఉండగా ఆందోళన చేస్తున్న రైతులకు సర్వేయర్ అధికారులు రెండురోజుల్లో రిపోర్టు అందచేస్తామని తేల్చి చెప్పారు. ప్రస్తుతం ఈభూ వివాదం మీద మాదా అనే సర్వే నంబర్ తేడా విషయంపై రెవెన్యూ అధికారులు తేల్చినప్పుడే సమస్య పరిష్కారం అవుతుందని భావిస్తున్నారు. కార్యక్రమంలో బాధిత రైతులు బోడ కనకరాజు, బోడకమలమ్మ, కుడికాల ఎల్లయ్య, సిద్దమ్మ, మల్లయ్య, పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు

**జఫర్‌గఢ్, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు మండలంలోని కూనూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఫర్వేజ్, సర్పంచ్ ఇల్లందుల కుమార్, అబ్దుల్‌కలాం విగ్రాహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కలాం జాతికి చేసిన సేవలను కొనియాడారు. డీఆర్‌డీవో ఇస్రోలలో కలాం చేసిన సేవలను గుర్తుచేశారు. వివిధ రంగాలలో ఏడు డాక్టరేట్ అవార్డులు లభించాయని, ఆయనకు పద్మభూషణ్ పద్మ విభూషణ్‌లతో పాటు భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డులు రావడం జరిగిందన్నారు. అబ్దుల్‌కలాం జాతికి చేసిన సేవలు మరువలేనివని ఈసందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ ఎల్లాచారి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, గిరిజ, ప్రభాకర్, అనిల్, విజయశ్రీ, సిరాజుద్దీన్, కరుణశ్రీ, శంకర్, ఉమా, యాదగిరి, శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బీఎంపీ పార్టీ బలోపేతానికి అందరు కృషిచేయాలి

**పాలకుర్తి, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో బహుజన ముక్తి మోర్చ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషిచేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బహుజన్ ముక్తిపార్టీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పక్షానికి ప్రత్యామ్నాయం బీఎంపీ పార్టీ మాత్రమేనని, బహుజనులు అంతా బీఎంపీతో కలిసి పార్టీ బలోపేతం చేయాలని, వ్యవస్థ మార్పుకోసం కార్యకర్తలు నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. అలాగే ప్రజల్లో చైతన్యం తేవడానికి అహర్నిశలు పనిచేస్తున్నామని, స్థానిక ప్రజాసమస్యలపై బీఎంపీ క్షేత్రస్థాయిలో పోరాటానికి సిద్ధంగా ఉందని, బీసీ ఎస్సీ,ఎస్టీ మైనార్టీల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తుందని తెలిపారు. బహుజనులు హక్కుల అధికారులకోసం బీఎంపీ రాబోవు ఎన్నికల్లో పోటీచేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ నరేందర్ పవార్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంబూకం, ఉమ్మడి వరంగల్‌జిల్లా కన్వీనర్ బాలునాయక్, రవీంద్ర, డి.బాలు, పాల్గొన్నారు.



## మారపాక రవి కోలుకోవాలని ఆలయంలోపూజలు

**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

జనగామ జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ స్టేషన్‌ఘన్‌పూర్ జడ్పీటీసీ మారపాక రవి అనారోగ్యంతో మూడురోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈవిషయం తెలుసుకున్న మండలంలోని తాటికొండ గ్రామస్తులు రవి త్వరగా కోలుకోవాలని ఆయన ఆరోగ్యం బాగుండాలని గ్రామంలోని శ్రీ రామాలయంలో శివాలయంలో శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ గ్రామ ఉపసర్పంచ్ మారపాక రాములు, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మారపాక యుగేందర్, మండల ప్రచార కార్యదర్శి మారపాక సంపత్, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు మారపాక శ్రీధర్, మండల సంయుక్త కార్యదర్శి మొగ్గం కృష్ణంరాజు, మండల సోషల్ మీడియా కార్యనిర్వహణ అధ్యక్షులు మారపాక ప్రశాంత్, పెద్దలు మారపాక ఆనందం, బాణాల సమ్మయ్య, గ్రామశాఖ కార్యదర్శి మారపాక జోజి, గ్రామ ఎస్సీ సెల్ కార్యదర్శి బట్టు ఏలియా, సిరిగిరి అనిల్, మారపాక దేవదాసు, బాణాల రమేష్ పాల్గొన్నారు.



## గ్రూప్-I అభ్యర్థులకోసం హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు

**జనగామ టౌన్, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

జనగామ జిల్లాకేంద్రంలో గ్రూప్-1 పరీక్ష రాసేందుకు వివిధ ప్రాంతాలనుంచి వచ్చే అభ్యర్థులకు పరీక్షాకే ంద్రాల గుర్తింపు గాను శనివారం హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలోని రైల్వే స్టేషన్ ప్రాంతం, బస్టాండ్ ఏరియాలో, జనగామ చౌరస్తాలో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటుచేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు తప్పనిసరిగా హెల్ప్‌డెస్క్‌ను సందర్శించాలని సలహాలు, సూచనల ప్రకారంగా ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు తెలిపారు. రైల్వేస్టేషన్ ప్రాంతంలోని హెల్ప్‌డెస్క్‌లో ఎ.సత్యపాల్, ఎ.సంపత్, కె.రాజు తదితరులు సలహాలు, సూచనలు అందిస్తున్నారు.



# మొక్కలకు ట్రీ గార్డ్ తప్పనిసరిగా ఉండేలా చూడాలి...

**-కాటారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

**-వనసేవకుడు డొంగిరి కొంరయ్యకు ఘన సన్మానం**

కాటారం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలోని మేడిపల్లి నుండి నస్తూర్‌పల్లి వరకు జాతీయ రహదారి రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించి సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వాచర్‌లకు నాటిన ప్రతి మొక్క బతికే విధంగా చూడాలని, ప్రతి మొక్క యుట్టూ కలుపు మొక్కలు తొలగించి సాసర్ లాగా చేసి కర్ర, ట్రీ



గార్డ్ తప్పని సరిగా ఉండేలా చూడాలని చెప్పారు. అనంతరం కాటారం పల్లె ప్రకృతి వనంలో నాటిన అన్ని మొక్కలు ఏపుగా పెరిగి మంచి వనంలా తయారు కావడంతో కష్టపడి పని చేసిన కూలీ డొంగిరి కొమురయ్యను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నస్తూర్‌పల్లి



ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మద్యాహ్న భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకొని మెనూ ప్రకారం ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయునికి తెలిపారు. ఈకార్యక్రమంలో నస్తూర్‌పల్లి సర్పంచ్ నిట్టూరి శేఖర్, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టెక్నికల్ అసిస్టెంట్ రవళి, పంచాయతీ కార్యదర్శి షగీర్ ఖాన్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

## గ్లోబల్ వాష్ డే..

కాటారం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

కాటారం మండలంలోని వీరాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్లోబలన హ్యాండ్ వాష్ డేను శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ..ప్రతి రోజు భోజన సమయం ముందు, వాష్ రూమ్‌కు వెళ్లి వచ్చిన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతిమ ఫౌండేషన్ మండల ఆర్గనైజర్ బొమ్మ భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ..మనం ఆరోగ్యంగా ఉండాలంటే ముందు మన చేతులు శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. చేతులు శుభ్రంగా లేకపోతే దానిక ఉండే క్రీములు, బ్యాక్టీరియా, వైరస్‌లు మనం తీసుకునే ఆహారం ద్వారా మన శరీరంలోకి వెళ్తాయని అన్నారు. దీని కారణంగా తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఈకార్యక్రమలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, రవీందర్, అంగన్‌వాడీ టీచర్ ప్రేమలత, కీర్తన, విద్యార్థులు పాల్గొన్నారు.



## చేతులు పరిశుభ్రంగా ఉంటేనే పరిపూర్ణ ఆరోగ్యం

**-వల్లెంకుంట పాఠశాలలో హ్యాండ్‌వాష్‌పై అవగాహన**

మల్హార్‌రావు, అక్టోబర్ 15, ప్రభాతవార్త

చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పరిపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుందని వల్లెంకుంట పంచాయతీ కార్యదర్శి నరేష్ అన్నారు. శనివారం మండలంలోని వల్లెంకుంట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మురికి చేతులతో అనేక రకాల రోగ కారక క్రీములు ఉంటాయని, ప్రతి ఒక్కరూ సబ్బు లేదా హ్యాండ్ వాష్‌తో చేతులు శుభ్రంగా ఉండేలా కడుగాలని సూచించారు. చేతుల పరిశుభ్రతపై సరైన అవగాహన లేకపోవడంతో కరోన, అతిసార తదితర వ్యాధులు ప్రబలి అనేక మంది ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. చేతుల పరిశుభ్రతతో కరోన మహమ్మారిని తరమికొట్టగలిగామని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# భూముల వివరాలు సర్వే అధికారులకు అందించాలి

గార్ల, అక్టోబర్15 ప్రభాతవార్త:

మండలంలో పోడుభూములను సాగుచేసుకుంటున్న రైతులు సర్వే అధికారులకు తమభూమి వివరాలను అందించాలని బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ సూచించారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టి ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో యేండ్లుగా పరిష్కారం కాని పోడుభూముల సమస్యను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని సంబందిత అధికారులకు మార్గదర్శకాలు విడుదల చేశారన్నారు. ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ సూచనల మేరకు మండలంలో పోడుభూములను సేద్యం చేసుకుంటున్న రైతులు తమ భూమి వివరాలను సర్వేకు వచ్చే సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎఫ్ఆర్‌సి కమిటి సభ్యులకు అందజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అద్యక్షులు ధరావత్ సక్రునాయక్, మండల నాయకులు పల్లెబోయిన లింగయ్య, రెడ్డిమల్ల ఉమేష్, గుగులోత్ లచ్చునాయక్, సోషల్‌మిడియా ప్రతినిధులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు, అలవాల శ్రీనివాసరావు, చిరుమర్తి చంద్రశేఖర్, తదితరులున్నారు.






## విద్యుత్ వినియోగదారులు లోకల్ కోర్టును సధ్వినియోగం చేసుకోండి

ఏటూరు నాగారం, అక్టోబరన 15, ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారుల అవగాహన కోసం ఏటూర్‌నాగారంలో లోకల్ కోర్టు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి అవకాశాన్ని టీఎస్ఎన్‌పిడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు సధ్వినియోగం చేసుకోవాలని ఫోరం చైర్ పర్సన్ పి. సత్యనారాయణ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పుణరుద్దరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడం, హోల్టేజ్ హెచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసులు మంజూరు, అధనపు లోడ్ క్రమ బద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించిన విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులను ఉదయం 10. గం నుంచి మధ్యాహ్నం 1.గంట వరకు స్వీకరించబడునని తెలిపారు. కాబట్టి టీఎస్ఎన్‌పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రాంమ్మూర్తి

ఏటూరు నాగారం, అక్టోబరన 15, ప్రభాతవార్త:

ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్‌ను ఆదివాసీ



సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఏటూర్‌నాగారం సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి శనివారం మర్యాధపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్‌ను సన్మానించిన వారిలో పీఏసీఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు విత్తనశుద్ధి చేయాలి

దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

రైతులు విత్తనాలు విత్తే ముందు విత్తనశుద్ధి చేసి విత్తితే ఎలాంటి చీడపీడలు దరిచేరవని జయశంకర్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఉపాధ్యక్షులు పుప్పాల శ్రీను, పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో శనివారం ఎడ్మెంట్ సీడు పిఎసి 751 ఎల్టీ మొక్కజొన్న హైబ్రేడ్ రాజు పంటలో క్షేత్రీయ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తే ముందు ఎంపిక చేసుకొని విత్తితే నాణ్యమైన పంటలు వస్తాయన్నారు. నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. రైతులు వ్యవసాయం సాగు చేసే ముందు అధికారులతో సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మునేందర్, కృష్ణ పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

విద్యారు ్థలు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రధానోపాధ్యాయుడు దుర్గా ప్రసాద్ అన్నారు. మండలంలోని నాచినపల్లి హైస్కూల్ విద్యార్థులు శనివారం వరంగల్‌లోని రీజినల్ సైన్స్ సెంటర్‌లో జిల్లా స్థాయి సదరన్ ఇండియా సైన్స్ ఫెస్టివల్ సైన్స్ డ్రామా పోటీల్లో నాచినపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు కరోనా కలో ్లలం నాటికను ప్రదర్శించి ద్వితీయ బహుమతిని పొందారు. జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి, జిల్లా సైన్స్ అదికారి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెల్దండి సుమలత, శ్రీనివాస్, మాధవి, వెంకట్రావ్, కరంచంద్, సుధీర్‌కుమార్, నాగరాజు, మాధవి, సంధ్యలు అభినందించారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# దొంగల రాకెట్ .... గుట్టు రట్టు

**-మణుగూరు నుండి తాడ్వాయికు స్కెచ్ వేసిన దుండగులు**
**-నాలుగు గ్రామాలలో రిక్కీ నిర్వహించి పశువుల వేట సాగించెను**
**-అన్నారం మేకల దొంగతనంతో పోలీసులు వెంబడించెను**
**-ఖమ్మం జిల్లాలో అమ్మివేసి కొమ్మాల మహాజాతరకు ఎసరు పెట్టెను**
**-21 మేకలు, రెండు దుక్కిటెద్దులు రూ.1.5లక్షలతో పట్టుబడే**
**-తాడ్వాయి శ్రమపడి తాడ్వాయి పోలీసులు పట్టుకొనెను**
**-తాడ్వాయి ఎస్సై కృషిని, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

జల్సాలకు అలవాటు పడిన మణుగూరుకు చెందిన ఓ ఇద్దరు యువకులు దొంగతనాలను చేయడం మొదలుపెట్టారు. కష్టపడకుండా సంపాదించాలనే దురాశ దుఃఖానికి మూలమైంది. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని మణుగూరుకు చెందిన ఆ ఇద్దరు యువకులు తాడ్వాయి మండలం కాటాపురం వచ్చి ఏడాది కాలం కావస్తుంది. మండలంలోని అన్నారం, నర్సాపురంల పలు గ్రామాలలో మేకలు, దుక్కిటెద్దులను అర్ధరాత్రి సమయంలో దొంగలిస్తున్నారు. పశువుల పోయిన యజమానులు మరుసటి రోజున చుట్టుపక్కల గ్రామాలలో వేతకసాగారు. ఫలితం దక్కలేదు. పవన్ అనే యువకుడు మణుగూరులో ఉంటుండగా, సతీష్ అనే యువకుడు పలు గ్రామాలలో రిక్కి నిర్వహించడం, మణుగూరులోని పవన్‌ను సమాచారం పంపించడం జరుగుతుంది. తురుక సీతారాములకు చెందిన మేకల గుంపును అన్నారంలోని గొత్తికోయగుడిసెల వద్ద దొడ్డిలో ఉంచుతుండెను. ఉన్నట్టుండి దొడ్డిలోని మేకల గుంపులో 21 మేకలు దొంగలించబడ్డాయి. ఈ విషయాన్ని మేకల కాపరి అయిన గొత్తికోయ యువకుడు పసిగట్టి సీతారాములకు చెప్పారు. మేకల గుంపులోని మేకలను దొంగలు పట్టుకెళ్ళిన విధానాన్ని ఆరాతీశారు. కరకగూడెం మీదుగా మణుగూరు నుండి పాల్వంచ సమీప గ్రామానికి చేరుకున్నట్లు ఆచూకీ లభించింది. తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది వేట సాగించారు. నాలుగు గ్రామాలలో దొంగలించిన మేకలు, దుక్కిటెద్దులను అమ్ముకుని వచ్చిన డబ్బులతో దొంగలు కొమ్మాల జాతరకు ఉడాయించారు. ఈ విషయాన్ని పోలీసులు పసిగట్టి దొంగలను పట్టుకున్నారు. మేకలను అమ్మితే రూ.1.5లక్షల డబ్బులు రాగా ఆ డబ్బును ఇద్దరు పంచుకున్నారు. జాతరలో పెద్ద వాహనం కొందామని పథకం వేశారు. పోలీసులు చాకచక్యంగా వ్యహరించి పట్టుకున్నారు. నగదు పాటు ఆ ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల అదుపులో ఉన్న యువకులను విచారించగా నర్సాపురంకు చెందిన పసుమర్తి రాంబాబు, యాప జగదీష్ దుక్కిటెద్దులను తొంగలించి అమ్మిన డబ్బులను పోలీసులకు చెప్పారు. పసరా ఎస్సై కృషిని, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కృషిని జిల్లా పోలీసులు అభినందించారు. యువకులు అడ్డదారుల్లో పోయి జల్సాలకు అలవాటు పడవద్దని కనిపెంచిన పిల్లలపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని తెలిపారు. తల్లిదండ్రుల ఆశలను ఆవిరి చేయవద్దని సూచించారు. గ్రామంలోని యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కష్టపడి పనిచేసి దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు.










## ఈనెల 19న అథ్లెటిక్స్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

*భూపాలపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 19న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించటం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య తెలిపారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే ఈ పోటీలను ఉదయం 9 గంటల నుండి నిర్వహించటం జరుగుతుందని వెల్లడి ంచారు. అండర్ 14,16,18,20 విభాగాలలో బాలబాలికలకు 100, 400,800,1500,5000 మీటర్ల పరుగు పందెం, జావెలిన్ త్రో, లాంగ్ జంప్, షాట్‌పుట్‌లలో పోటీలు నిర్వహించి ఎంపిక చేయటం జరుగుతుందని అన్నారు. ఈ పోటీలలో ఎంపికయిన వారిని అక్టోబర్ 22,23 తేదీలలో హన్మకొండలోని జేఎన్ స్టేడియంలో నిర్వహించే 8వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియన్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనటం జరుగుతుందన్నారు.

## అక్షరాభ్యాసం కార్యక్రమంను ప్రారంభించిన కౌన్సిలర్

*భూపాలపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 22వ వార్డు లక్ష్మినగర్‌లో



శనివారం అక్షరాభ్యాసం కార్యక్రమంను కౌన్సిలర్ ముంజాల రవీందర్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం కోడిగుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముంజాల నిర్మల, ఏఎన్ఎం సరోజన, అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఆశ వర్కర్ రజిత పాల్గొన్నారు.

## మైనార్టీ సెక్రటరీని కలసిన గ్రంధాలయ సంస్థ చైర్మన్

*భూపాలపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ గురుకులాల విద్యా సంస్థల సెక్రటరీ బి షఫీ ఉల్లాను జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ శనివారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసారు. భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు కార్యదర్శిని కలసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో మైనార్టీ స్టడీ సెంటర్ కోసం కేటాయించిన స్థలంకు పెన్సింగ్ వేయటం కోసం ఐదు లక్షలను కేటాయించాలని కోరగా మంజూరు చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ముస్లీం, క్రిస్టియన్ మైనార్టీల కోసం నిధులను విడుదల చేసేందుకు కృషి చేయటం జరుగుతుందని వెల్లడించారు.



## ప్రభుత్వం అందించే భీమా చేయండి దీమాగా ఉండండి

*నల్లబెల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం భారతీయ తపాలాశాఖ ద్వారా అందించే ప్రమాధబీమాను ప్రజలు సద్వినియోగ పర్చుకొని దీమాగా ఉండాలని ఆ శాఖ అసిస్టెంట్ పోస్టల్ సూపరిండెంట్ ప్రభాకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫిస్ ములుగుజిల్లా అడవిమల్లంపల్లి సబ్‌పోస్టాఫిస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఏరా ్పటు చేసిన పోస్టల్ బీమా అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పరకాల పోస్టల్ అసిస్టెంట్ సూపరిండెంట్ ప్రభాకర్ మాట్లాడుతూ పోస్టాఫిస్ ద్వారా కేవలం 399 రూపాయలకే పదిలక్షల రూపాయల ప్రమాధ బీమా లభించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఈ బీమాను ప్రతి వ్యక్తి కచ్చితంగా చేసి దీమాగా ఉండాలని ఆయన కోరారు. తపాల శాఖ పోస్టుపేమెంట్ బ్యాంక్ ద్వారా నిర్వహిస్తున్న ఈ ప్రమాధ బీమా పాలసీ ద్వారా తక్కువ ప్రీమియంతోనే ఎక్కువ బీమా సౌకర్యం పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందించిన ఈ పదిలక్షల బీమా సౌకర్యాన్ని బాద్యతగా సద్వినియోగ పర్చుకోవాలని ఆయన కోరారు. 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వరకు వయసు గలవారు ఈ పాలసికి అర్హులని పాలసీదారుడు ప్రమాధవశాత్తు మరణిస్తే పదిలక్షల రూపాయలు ఆ కుటుంబానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సౌకర్యాన్ని పోస్టల్ సిబ్బంది ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించి బీమా చేసుకునే విధంగా ప్రోత్సహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ఎస్పీఎం కుమారస్వామి, మల్లంపల్లి ఎస్పీఎం అతుల్‌మేల్, ఓవర్షర్, మేలోర్షల్, జగదీశ్వర్, మల్లంపల్లి, నల్లబెల్లి ఎస్‌వో పరిధిలోని డీపీఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరెకుల సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

*దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త*

అరెకుల సంక్షేమ సంఘం నూతన గ్రామ కమిటీ అద్యక్షునిగా మాలగాని సుబ్బారావును కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని శివాజినగలో సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులు సుకినె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్భి బోరగాని చందర్‌రావు, సహాయ కార్యదర్శి సుకినె నాగరాజు, కోశాధికారి బుస్సారి చందర్‌రావు, కమిటీ సభ్యులు రతీష్, బుస్సారి రాజేశ ్వర్‌రావు, బోరగాని శ్రీకాంత్, మాలగాని రాజేశ్వర్‌రావు, దొనికెల కృష్ణరావు ఈ కమిటీ జిల్లా గౌరవ అద్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగంపెల్లి ఉమార వీందర్, ఉపసర్పంచ్ గణేష్, రైతు గ్రామ కోఆర్డినేటర్ సుకినె శ్రీనివాస్, మాలగాని రామారావు, బోరగాని చందర్‌రావు, తిరుమల రావు, బుస్సారి రాజేశ్వర్‌రావు, రామారావు, రాజేశ్వర్‌రావు, శంకర్‌రావులు పాల్గొన్నారు.



# పరీక్షా కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

## - మానుకోట డిఎస్పీ సదయ్య

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*
జిల్లా వ్యాప్తంగా నేడు నిర్వహించే గ్రూపు 1 వ్రాత పరీక్షలకు సంబంధించి అన్ని పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేయడమే కాకుండా క్షేత్రస్థాయిలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మానుకోట డిఎస్పీ సదయ్య తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని గ్రూపు 1 పరీక్షలు నిర్వహించే ప్రభుత్వ పాఠశాలను పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా పరిధిలోనే 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయగా 4,152 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని జిల్లా పరిధిలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, సిబ్బంది మొత్తం 120 మందితో బందోబస్తు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలు, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య వివరాలు ఫాతిమా హైస్కూలులో 240 మంది, గాదె రుక్మారెడ్డి హైస్కూలులో 288, శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల నందు 216, అనంతారం మోడల్ స్కూల్‌లో 240, ఎస్వీ విద్యాలయం పాఠశాల 216, ప్రభుత్వ డిగ్రీ కళాశాల 240, నలంద డిగ్రీ కళాశాల 360, సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో 312, తక్షశిల పాఠశాలలో 288, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 240, ఏకశిల పాఠశాలలో 240, మదర్‌థెరిసా స్ర కళాశాలలో 192, సమత డిగ్రీ కళాశాలలో (తొర్రూరు) 552, శ్రీరామ డిగ్రీ కళాశాలలో (తొర్రూరు) 312 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఆయన వెంట పట్టణ సిఐ సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# అబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగిస్తాం

## - పాలకుర్తి బిజెపి నియోజకవర్గ ఇంచార్జి పెదగాని సోమయ్య

*తొర్రూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*
భారత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలం ఆశయాలను కొనసాగిస్తామని బిజెపి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పెదగాని సోమయ్య అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో అబ్దుల్ కలాం 91వ జయంతిని పురస్కరించుకొని పట్టణ శాఖ అధ్యక్షులు పల్లె కుమార్ అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం అందరికీ స్పూర్తిదాయకమని భరతమాత గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడారు. భారత శాస్త్ర సాంకేతిక రంగాలలో కలాం చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరిపాటి రాంమోహన్ రెడ్డి, పూసల శ్రీమాన్, వెంకన్న, మంగళంపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, రాయపురం రాజ్‌కుమార్, జలగం నవీన్, భరత్, వినయ్ శర్మ, నవీన్, గంధం రాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

**....... కలాం సేవలు చిరస్మరణీయం**
**....... నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్**

శాస్త్ర సాంకేతిక రంగాల్లో పరిజ్ఞాన పితామహుడు, మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం అని నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ అన్నారు. శనివారం మండల కమిటీ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం 91వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. భారత రక్షణశాఖకు ఎన్నో క్షిపణులను అందచేసి క్షిపణి రంగాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లెర్ల రమేష్, శ్రీరామ్ నవీన్, రాజశేఖర్, లాలయ్య, వీరస్వామి, నరేష్, పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.



# వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

## - మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య

*తొర్రూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*
కరోనా మహమ్మారి కారణంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ప్రపంచ చేతులు కడుక్కునే దినోత్సవం సందర్భంగా సిబ్బందితో కలిసి చేతులు కడుక్కునే కా ం ్య ( క ్ వ ా ని న్న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి తమ ఆరోగ్యాన్ని తాము కాపాడు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పాల్గొన్నారు.



# దశలవారిగా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం

## - మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*
జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 12వ వార్డులో పర్యటించి టీచర్స్ కాలనీలో వరద కాలువ సమస్యను పరిశీలించి అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే పిల్లల పార్కును సందర్శించి సిబ్బందిని పలు వివరాలను అడిగి తెలుసుకొని సూచనలిచ్చారు. చైర్మన్ వెంట టీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, డిఈ ఉపేందర్, తదితరులు ఉన్నారు.



# సత్ప్రవర్తనతో సమాజంలో జీవించాలి

## - సిఐ సాగర్

*మరిపెడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*
యువతీ యువకులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సమాజంలో సత్ప్రవర్తనతో జీవించాలని సిఐ సాగర్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో పోలీస్ స్టేషన్‌లో మనలో మార్పు కార్యక్రమంలో భాగంగా గతంలో గంజాయి కేసులు నమోదైన మరిపెడ గ్రామానికి చెందిన 11 మంది నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గంజాయి పండించడం, రవాణా చేయడం, సేవించడం చట్టరీత్యా నేరమన్నారు. చట్టానికి లోబడి తమ జీవితాలను సుఖవంతంగా నిర్వహించుకోవాలన్నారు. అనంతరం నేరస్తులను తహశీల్దారు పిల్లి రాంప్రసాద్ ముందు బైండ్ ఓవర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్, సిబ్బంది క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# కార్పోరేట్ విద్యను వ్యతిరేకించాలి

## - టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*
సకల జనులు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో పాలకులు విద్యను ప్రైవేటీకరణ చేయడం కోసం కుటిల ప్రయత్నం చేస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నలంద డిగ్రీ కళాశాలలో నవంబర్ 4, 5, 6 తేదిలలో వరంగల్‌లో జరిగే పిడిఎస్‌యు రాష్ట్ర 3వ మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నలంద కళాశాల కరస్పాండెంట్ డా॥ డోలి సత్యనారాయణ, పిడిఎస్‌యు నాయకులు బోనగిరి మధు, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, నాయకులు నాగరాజు, విజయ్, సుస్మిత, అంజలి, దిలీప్, కుష్మంత్, శివాజీ, పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# పరిశోధన ఫలితాలు సగటు మానవుని ప్రగతికి ఉపయోగపడాలి

## - కలాం నీకు సలాం

## - మానుకోట డిఎస్పీ సదయ్య

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*
మాన్ ఆఫ్ ఇండియాగా రామేశ్వరం నుండి రాజబాటలో రాష్ట్రపతిగా ఎదిగిన మహనీయుడు అబ్దుల్ కలాం అని మనం చేసే పరిశోధన ఫలితాలు సగటు మానవుని ప్రగతికి ఉపయోగపడాలని ఆకాంక్షించిన గొప్ప మేధావి అని మానుకోట డిఎస్పీ సదయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని డిఎస్పీ కార్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త ఎపిజె అబ్దుల్ కలాం 91వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డా॥ పరికిపండ్ల అశోక్, పట్టణ సిఐ ఐ. సతీష్, బయ్యారం సిఐ బాలాజీ, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# సైబర్ నేరాలపై పసిగట్టాలి

## - ఎస్సై బాలకృష్ణ

*మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:*
సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగాసైబర్ నేరాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బాలకృష్ణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్‌లో జిల్లా షీటీం బృందం గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ షీటీం బృందం సైబర్ నేరాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని, అలాగే షీటీం కళాబృందం కూడా ప్రజలను చైతన్యపరచాలని కోరారు. ప్రజలు సైబర్ నేరాలపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి ఏదైనా నేరం జరిగితే వెంటనే జాతీయ సైబర్ హెల్ ్ప నెం.1930కి ఫోన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీటీం ఎస్సైలు రాజేశ్వరి, ఆనంద్, పోలీస్ సిబ్బంది అరుణ, పార్వతి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్దే లక్ష్యం

**పెద్దవంగర,అక్టోబర్ 15,ప్రబాతవార్త**

గ్రామాల అభివృద్దే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మలు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ఉప్పరగూడెం గ్రామంలో వైకుంఠధామాన్ని సర్పంచ్ దుంపల జమున సమ్మయ్యతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహాకారంతో గ్రామాలన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నయన్నారు.చనిపోతే ఆరడుగుల జాగలేని దుస్థితి ఎక్కడ ఖననం చేయాలో తెలియని పరిస్థితి.వర్షం కురిస్తే దారిలేక మధ్యలోనే తంతు నిలిపివేసిన సంఘటనలు ఎన్నో చూశాం.చివరి మజిలీ ప్రశాంతంగా సజావుగా సాగాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో వైకుంఠధామలు అంకురార్పణ చేశారు.సకల సౌకార్యలతో చివరి ప్రస్థానం ముగిసేలా ఏర్పాటు చేశారన్నారు.ప్రతి గ్రామ పంచాయితీలో అన్ని వర్గాల వారి కోసం రూ.10లక్షలతో వైకుంఠధామాలు నిర్మించి కష్టం లేకుండా చేశారన్నారు. అంతకుముందు ఇదే గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ తండ్రి మేకల వెంకటయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మరణించగా అతని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రరంలో మండల ప్రధానకార్యదర్శి శ్రీరాం సంజయ్,నాయకులు శ్రీరాం సుధీర్‌బాబు, రాజు యాదవ్,ముజీబుద్దిన్,నీలం సోమయ్య,అనపురం రవి,మధుసూదన్, సోమల్లు,రాము,శరబోద్దిన్,వేణు,సమ్మయ్య,పరుశరాం,రమేష్,ధర్మపాల్,సత్తయ్య,మహేందర్,సతిష్,వెంకన్న,సంతోష్,మధర్,సంధీప్,నరసింహ,ఎల్లయ్య తదితరులు పాల్గోన్నారు.



## అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

**పెద్దవంగర,అక్టోబర్ 15,ప్రభాతవార్త**

భారతరత్న,దివంగత మాజీ రాష్టపతి డా.ఎపీజే అబ్దుల్ కలాంను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు మడిపెద్ది వెంకన్న అన్నారు.శనివారం మండలంలోని చిట్యాల ఉన్నత పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న,దివంగత మాజీ రాష్టపతి డా.ఎపీజే అబ్దుల్ కలాం నిరుపేద కుటుంబంలో జన్మించి దేశానికి గొప్ప శాస్త్రవేత్తగా, ఉపాధ్యాయుడిగా,రాష్ట్రపతిగా ఎన్నో సేవలు చేశారని ఆయనను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.సమస్త మనవాళి కోసం చేసిన పరిశోధనలు, దేశం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అనే నినాదంతో పిల్లలు జీవితంలో పైకి రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రైమరి స్కూల్ ఎచ్ఎం నరేష్,ఉపాధ్యాయులు రమేష్‌నాయక్,కోటేశ్వర్,సురేందర్,శివకుమార్, సోమయ్య ,అంజనేయులు, చింతలసురేష్,గీత ,అరుణ,సుదర్శన్ ,కరుణ,రాధ,విద్యార్థులు పాల్గోన్నారు.



## బీజేపీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి గెలుపుకోసం ప్రచారం

**జనగామ, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

మునుగోడులో బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపుకోసం చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు బయ్యని చంద్రశేఖర్, రైల్వే బోర్డు



మెంబర్ కొంత నాగార్జునరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరిస్తూ బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రెడ్డి కమలం గుర్తుకుఓటు వేసిగెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దొంతిరి నర్సింహారెడ్డి, బత్తుల జంగయ్యగౌడ్, రాచకొండ కృష్ణ, సర్పంచ్ సుమిత్ర సత్తయ్య, మారోజు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## రైస్‌మిల్లులకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**బచ్చన్నపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

మండలకేంద్రంలోని రెండు రైస్‌మిల్లులకు విద్యుత్ శాఖ అధికారులు కరెంటుసరఫరా నిలిపివేసిన సంఘటన శనివారం వెలుగుచూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. రైస్‌మిల్లులకు పొల్యూషన్ పర్మీషన్ లేదని పలువురు పొల్యూషన్ కంట్రోల్‌బోర్డుకు ఫిర్యాదు చేయగా వారి ఆదేశాల మేరకు ఎలాంటి అనుమతులు లేనందున విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు తెలిసింది. బసిరెడ్డిపల్లి రోడ్డులో ఉన్న సిద్దేశ్వర వాసవి మిల్లు, జనగామ రోడ్డులో ఉన్న మరో మిల్లు యజమానులు పొల్యూషన్ అనుమతులు తీసుకోకుండానే మిల్లులను నడిపిస్తు ప్రజలను అనారోగ్యబారిన పడేస్తున్నారని ఫిర్యాదు చేయడంతో మిల్లులకు విద్యుత్‌సరఫరా నిలిపివేశారు.



## మునుగోడులో టీఆర్‌ఎస్‌గెలుపు ఖాయం

**రఘునాథపల్లి, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపు ఖాయమని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రచార



కార్యదర్శి తాటికొండ వెంకటేశ్ యాదవ్ అన్నారు. శనివారం టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గంలోని గట్టుప్పల్ మండలం నామపురంగ్రామంలోనాయకులు ఇంటింటికి వెళ్లి టీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా తాటికొండ వెంకటేశ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ ఉప ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు డిపాజిట్ దక్కదని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలోఎంపీటీసీ శాగ నాగరాజు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## సీఐటీయు మండల కన్వీనర్‌గా చిట్యాల సోమన్న

**పాలకుర్తి, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

సీఐటీయు పాలకుర్తి మండల కన్వీనర్‌గా చిట్యాల సోమన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు తెలిపారు. శనివారం మండలకేంద్రంలో సీఐటీయు మూడో మండల మహాసభ జరిగింది. ఈసందర్భంగా సీఐటీయు నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన చిట్యాల సోమన్న కమిటీ సభ్యులుగా మాసంపల్లి నాగయ్య, అంబటి సోమయ్య, సిద్దం రమేష్, భారత్ దేవేందర్, మోకాటి సోమయ్య, ఏనుగుతల వెంకన్న, ఎడ్ల భిక్షపతి, మందసంపత్, చిక్కుడు మల్లయ్య, గాదెపాక కుమార్, దండంపెల్లి సోమన్న, గాదరి ఇస్తారి, పసులాది నవీన్, ఎల్.దర్గయ్య, ఏనగతల సోమన్నలు ఎన్నికయ్యారని తెలిపారు.

# తొర్రూరు వార్త

## యాదవ మహాసభ మండల అధ్యక్షులుగా బొల్లు

**నెల్లికుదురు,అక్టోబర్ 15,ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి చెందిన బొల్లు లింగమూర్తిని తెలంగాణ యాదవ మండల మహాసభ అధ్యక్షులుగా నియమించినట్లు యాదవ మహాసభసంఘం జిలా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ తెలిపారు.శనివారం మండల కేంద్రంలో యాదవ జిల్లా మహాసభ అధ్యక్షులుతోపాటు జిల్లా కార్యదర్శి సట్ల గోవర్దన్,బయ్యారం మండల ప్రధాన కార్యదర్శి కోడి అరుణ్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు.వారు తెలిపిన మండల కమిటీ వివరాలిలా ఉన్నాయి...మండల అధ్యక్షులుగా బొల్లు లింగమూర్తి,వర్కింగ్ అధ్యక్షులుగా గుండెబోయిన ఉపేందర్,మండల ప్రధాన కార్యదర్శిగా జంగ వంశీ,ఉపాధ్యక్షులుగా ఉడుత అనీల్ ,శ్రీకాంత్‌లతోపాటు కుమార్, హరీష్,మహేష్,దొంతుల హరీష్,మహేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



## వ్యక్తిగత పరిశుభ్రత ఎంతోమేలు

**చిన్నగూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే బాధ్యతగా



ఎప్పటికప్పుడు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,వ్యక్తిగత పరిశుభ్రత ఎంతోమేలు చేస్తుందని వైద్యసిబ్బంది అన్నారు. శనివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిశుభ్రత పాటిస్తూ వ్యాధుల నుండి రక్షణ పొందాలని ప్రతి విద్యార్థి వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శపాఠశాలలో వంటగది నిర్మించాలి

**జఫర్‌గడ్, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ జఫర్‌గడ్ ఆదర్శ పాఠశాలలో వంటగదిని వెంటనే నిర్మించాలని డిమాండ్‌చేశారు. శనివారం మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం చేసే ముందు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలన్నారు. పాఠశాలలో వంటగదిలేక ఆరుబయట వంట చేయడం జరుగుతుందని, వెంటనే వంటగది నిర్మించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకవస్తే సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అక్షయ్‌కుమార్, మసూర్, ఆదర్ష్, మంజుబాయ్ తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

**కేసముద్రం, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో వెలుగు భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఆ గ్రామ పొదుపు సంఘాల మహిళలు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శనివారం గ్రామ సర్పంచ్ నాగవల్లి జ్యోతికి వారు వినతిపత్రం అందజేసారు. గ్రామంలో 62 మహిళా పొదుపు సంఘాలు, 2 గ్రామైక్య సంఘాలు ఉన్నాయని, సమావేశాలు నిర్వహించుకున్నప్పుడు భవన సదుపాయం లేక ఇబ్బందులు పడాల్సి వస్తున్నదన్నారు. ప్రభుత్వ పరంగా తమకు ఇక్కడ ఒక భవన నిర్మాణం చేపట్టాలని గతంలో ఎన్నోమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని పొదుపు సంఘాల మహిళలు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేసారు. భవన నిర్మాణ ఖర్చుల కొరకు తమ సంఘాల నుండి కొంత మొత్తాన్ని జమ చేస్తున్నామని, అయితే భవన నిర్మాణానికి అవసరమైన ఖాళీ స్థలం లేనందున అట్టి నిర్మాణం జరగడం లేదన్నారు. గ్రామంలోని కొత్త కాలనీలో గతంలో ప్రభుత్వ భవనాల కొరకు ఏడు ప్లాట్లను కేటాయించారని, అయితే వాటిని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసారని ఆరోపించారు. కబ్జాదారులపై చర్యలు తీసుకొని వారి నుండి అట్టి స్థలాన్ని స్వాధీనం చేసుకొని వెలుగు భవన నిర్మాణం కొరకు కేటాయించాలని వారు తమ వినతిపత్రంలో విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి, విఓ సిఎ పాల్గొన్నారు.



## విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతను పాటించాలి

**కేసముద్రం, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఇనుగుర్తి పిహెచ్‌సి అధికారులు సూచించారు. గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా మండలంలోని ఇనుగుర్తి హైస్కూల్, లాలూతండా ప్రాథమిక పాఠశాలల్లో పిహెచ్‌సి అధికారులు అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పలు సూచనలు చేసారు. విద్యార్థులు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కున్న తర్వాతనే ఆహారం తీసుకోవాలని, దీని వల్ల సూక్ష్మ క్రిములను నివారించి వ్యాధుల బారిన పడకుండా చూసుకోవచ్చున్నారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతలైన వి.కార్తిక్, పి.జీవన్, బి.బోగేశ్వర్‌లకు బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజేందర్, గోపి, ఆజాద్ చంద్రశేఖర్, రాములు, ఆసుపత్రి సిబ్బంది కవిత, అల్లిక, శ్రీలత, రమ, లక్ష్మి, అరుణ, శ్యామల పాల్గొన్నారు.



## కొట్టాల గ్రామంలో ఎమ్మెల్యే రాజయ్య ఇంటింట ప్రచారం

**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

మునుగోడులో జరిగే ఉప ఎన్నికల్లో భాగంగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య తన అనుచరులతో కలిసి టీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపుకొరకు మునుగోడు నియోజకవర్గంలోని కొట్టాల గ్రామంలో శనివారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఓట్ల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ప్రజా ప్రతినిధులు, మునుగోడు నియోజకవర్గ టీఆర్ఎస్‌పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారు.



## మంత్రి సహకారంతో తండాల అభివృద్ధి

**పాలకుర్తి, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతోనే గిరిజన తండాలు అభివృద్ధి చెందుతున్నాయని టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్ అన్నారు. శనివారం మండలంలోని హట్యాతండా శివారు లచ్చునాయక్ తండాలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు సహకారంతో తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా చేసి తండాల రూపురేఖలు మార్చారన్నారు. రానున్నరోజుల్లో మంత్రి దయాకర్‌రావుకు అందరం కలిసికట్టుగా ఉంటూ వారికి సహాయ సహకారం అందిస్తూ మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. సమావేశంలో గ్రామ సర్పంచ్‌మహేందర్, పోశాల వెంకన్న, ముస్కు అశోక్, ఉత్తమ్, మనోహర్, బిక్యానాయక్ పాల్గొన్నారు.

## బిల్డింగ్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు**

**మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

తెలంగాణ బిల్డింగ్ మరియు అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 3వ మహాసభలను వచ్చే నెల 8, 9 తేదీలలో నిర్వహించనున్నారని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు అన్నారు. శనివారం జిల్ల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశం టి. శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల వయస్సున్న ప్రతి కార్మికునికి పెన్షన్ నెలకు 10 వేలు ఇవ్వాలని, అదేవిధంగా ప్రతి కార్మికునికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. సంక్షేమ బోర్డు పథకాలకు ధరఖాస్తు చేసుకున్న కార్మికులకు జాప్యం లేకుండా సహాయం అందించాలన్నారు. అలా కాకుండా దరఖాస్తుదారులకు ఏదో ఒక లోపం చూపి వెల్ఫేర్ బోర్డు నుండి వేయి కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి మల్లించిందని విమర్శించారు. వచ్చే నెల 8,9 తేదీలలో మహబూబాబాద్ జిల్లాలో జరగబోవు 3వ రాష్ట్ర మహాసభలకు కార్మికులంతా హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి. మధు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుంట ఉపేందర్, ఆకుల రాజు, నాయకులు కోటేశ్వరరావు, బానోత్ శంకర్, యాదగిరి, హుస్మాన్, ఉప్పలయ్య, సైదులు, రాము, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## మానవ సేవే మాధవ సేవ

**- లయన్స్ క్లబ్ సేవాతరుణి అధ్యక్షురాలు వజినేపల్లి దీప**

**తొర్రూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:**

మానవ సేవే మాధవ సేవకు మించిందని అవసరార్థులకు కడుపునిండా అన్నం పెట్టినవారు మహాదానం చేసి పుణ్యం కట్టుకుంటారని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవాతరుణి అధ్యక్షురాలు వజినేపల్లి దీప తెలిపారు. శనివారం డివిజన్ కేంద్రంలో ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా నిరుపేదలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని క్లబ్ సభ్యురాలు దొనికెన రజని జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించారు. క్లబ్ ప్రతినిధులు ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మహా గొప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి వజినేపల్లి శైలజ, కోశాధికారి చీదర నీలిమ, స్వాతి, నగేష్, రమేష్ భూపతి, పాల్గొన్నారు.






## యూత్ నాయకుడిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే

**గూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

ఇటీవల నూతనంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకమైన మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన బొల్లికొండ మధును నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యుడు దొంతి మాధవరెడ్డి అభినందించారు. స్థానిక పలువురు కాంగ్రెస్ నాయకులు, యూత్ జిల్లా కార్యదర్శితో కలిసి నర్సంపేటకు వెళ్లిన మధు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసాడు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ పార్టీకి కీలకమైన యూత్ కాంగ్రెస్ విభాగ అభివృద్ధికి కృషి చేయాలని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ధ్యేయంగా పని చేయాలని సూచించినట్లు మధు తెలిపారు. దొంతిని కలిసిన వారిలో స్థానిక నాయకులు చిట్టె వెంకన్న, అర్రెం వీరస్వామి, పూజరి శంకర్, హెచ్చు శివకృష్ణ, చీకటి శ్రీనివాస్, సమ్మెట శ్రీను, మేర్గు మధు, కాలె కుమారస్వామి పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

**గూడూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని మండలంలోని తీగలవేణి సర్పంచ్ వేం శైలజామోహన్‌రెడ్డి కోరారు. ఆ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సమావేశంలో సర్పంచ్ మాట్లాడారు. పిల్లల విద్యాభివృద్ధి పట్ల కూడా వారి తల్లిదండ్రులు ధృష్టి సారించాలని, పాఠశాలకు క్రమం తప్పకుండా తమ పిల్లలు హాజరయ్యేలా ఎప్పటికప్పుడు పరిశీలించాలని కోరారు. ఉపాధ్యాయులతో తల్లిదండ్రులు సహకరిస్తూ తమ పిల్లల చదువుపై శ్రద్ధ చూపిస్తేనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చున్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో హెచ్‌ఎం భిక్షపతితో పాటు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వరంగల్‌లో ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయం

## మంత్రి ఎ ర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

చారిత్రక చరిత్ర కలిగి తెలంగాణలోనే వేగంగా అభివృద్ధి బాటలో పననిస్తున్నా వరంగల్‌లో ప్రావర్టీ షో నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వరంగల్‌లో రెండు రోజుల పాటు హన్మకొండలోని విష్ణుప్రియ గార్డెన్లో జరునగున్న క్రెడాయ్ వరంగల్ ప్రాపర్టీ షో-2022ను ప్రభుత్వ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌తో కలిసి జ్యోతి వెలిగించి మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చారిత్రక చరిత్ర కలిగి తెలంగాణలోనే వేగంగా అభివృద్ధి బాటలో పయనిస్తున్న వరంగల్‌లో ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయమన్నారు. రెండు రోజుల పాటు జరిగే ప్రాపర్టీ షో నందు రియల్టర్లు, బిల్డింగ్ మెటీరియల్ తయారీదారులు, కన్సల్టెంట్లు, ఆర్థిక సంస్థలను ఒకేతాటిపైకి తీసుకురావడానికి, రియల్ ఎస్టేట్ రంగంలో అత్యాధునిక దోరణులను ఒకే చోట ప్రదర్శించడానికి కృషి చేసిన క్రెడాయి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సొంత ఇంటి కళను నిజం చేసేందుకు కెడ్రాయి కృషి చేయాలని అందుకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వరంగల్‌లో వ్యాపార అభివృద్ధికి పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావాలి. అందుకు ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు సహకారం అందిస్తున్నారు.







# కొందరు ప్రజాప్రతినిధులు భయపెడుతున్నారు

## పని చేయలేకపోతున్నామని వాపోతున్న మైనింగ్ అధికారులు

### గుట్ట మాయం వార్తా కథనంపై స్పందించిన అధికారులు



**మహబూబాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

ప్రభుత్వానికి మైనింగ్ శాఖ ద్వారా ఆదాయం వచ్చే క్రమంలోనే కొందరు అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు ఆ గుట్ట తవ్వకాలను అడ్డుకుంటే మహబూబాబాద్‌లో పని చేయలేరని భయభ్రాంతులకు గురిచేస్తున్న కొంతమంది మైనింగ్ అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వార్తా దినపత్రికలో గుట్ట మాయం అనే కథనం శనివారం రావడంతో స్పందించిన మైనింగ్ అధికారులు వెంటనే అక్రమ తవ్వకాలు జరుపుతున్న గుట్ట ప్రాంతానికి వెళ్లి పనులను నిలిపివేశారు. అనంతరం మైనింగ్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టను త్రవ్వకాలు జరిపితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సంబంధిత విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇదే క్రమంలోనే గుట్టను త్రవ్వకాలు జరుపుతున్న వ్యక్తులు మాట్లాడుతూ గుట్టకు సంబంధించిన పనులు ప్రారంభించక ముందే మావద్ద అందరూ డబ్బులు తీసుకున్నారని గుట్ట లేదా ఇతర గ్రావెల్ మట్టిని తరలించాలంటే సంబంధిత రెవెన్యూ, మైనింగ్, ఫారెస్టు అధికారుల పర్మిషన్ ఉండాలే కాని గుట్టను అక్కడ నుండి తరలించడం కొరకు కొంతమంది డబ్బులు కూడా తీసుకోవడం జరిగింది.

# గ్రూప్ వన్ పరీక్ష అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకూడదు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రూప్-1 పరీక్షరాసే అభ్యర్థులకు ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. శనివారం జనగామ జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను సందర్శించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా కలెక్టర్ హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఆర్యభట్ట హైస్కూల్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ పరీక్షా కేంద్రంలో రిజిస్ట్రేషన్ డెస్క్ బయోమెట్రిక్ విధానం ఉన్నందున పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 8గంటల నుంచి పరీక్షా కేంద్రాలకు చేరుకుంటారని అధికారులు సమయానుకూలంగా విధుల్లో ఉండి అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించాలన్నారు. పరీక్షా కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. సీసీకెమెరాలు ఏర్పాటు చేసినందున రికార్డింగ్ పనితీరును పర్యవేక్షించాలన్నారు. తాగునీరు వైద్యశిబిరం ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే సెయింట్‌పాల్స్, సాన్‌మారియా హైస్కూళ్లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కూడా సందర్శించి పరిశీలించారు. అధికారులు అందరూ అందుబాటులో ఉండి పరీక్షాకేంద్రాల నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు తెలియచేయాలన్నారు. బస్టాండ్‌లో, చౌరస్తాలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు తప్పనిసరిగా హెల్ప్‌డెస్క్‌ను సందర్శించాలని సలహాలు, సూచనల ప్రకారంగా ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, ఆర్డీవోలు సిహెచ్.మధుమోహన్, కృష్ణవేణి, డీపీవో రంగాచారి, మున్సిపల్ కమిషనర్ రజిత, జనగామ తహసీల్దార్ రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# నేడు గ్రూపు I పరీక్ష

## అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్తః**

నేడు జరగనున్న గ్రూపు 1 ప్రిలిమినరీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8:30 వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక ఒక ప్రకటన ద్వారా తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గ్రూప్ 1 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8:30 వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదేవిధంగా 10:15 తర్వాత వచ్చిన అభ్యర్థులు పరీక్షా హాలులోకి అనుమతించడదన్నారు. ఈ పరీక్ష మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరగనుంది. కావున అభ్యర్థులు సకాలంలో హాజరు కాగలరు.

# బోజర్వులో వ్యక్తి కిడ్నాప్ కలకలం..!

**చెన్నారావుపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

అర్ధరాత్రిపూట ఓ వ్యక్తి కిడ్నాప్‌కు గురై కలకలం సృష్టించిన సంఘటన మండలంలోని బోజర్వు గ్రామంలో శనివారం వెలుగుచూసింది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఇట్టబోయిన నాగరాజు అనే వ్యక్తి నర్సంపేటలో హమాలీ కార్మికుడిగా పనిచేస్తాడన్నారు. రోజు మాదిరిగానే శుక్రవారం పనికి వెళ్లి రాత్రి ఇంటికి చేరుకొని పడుకున్నాడన్నారు. అర్ధరాత్రి కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు వాహనంలో గ్రామానికి చేరుకున్నారన్నారు. సుమారు రెండు గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకొని తలుపు తట్టి నాగరాజును వాహనంలో తీసుకొని వెళ్లారన్నారు.

**గ్రామంలో కలకలం....**

కాగా విషయం తెల్లవారే సరికే గ్రామంతో పాటు మండలంలో దావణంలా వ్యాపించడంతో అయోమయం నెలకొంది. వచ్చిన వ్యక్తులు ఎవరై ఉంటారు. ఇతడిని ఎందుకు తీసుకెళ్లారనేదానిపై పలు అనుమానాలు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ మహేందర్ తన సిబ్బందితో ఉదయమే గ్రామానికి చేరుకున్నారు. అతని తల్లిని, సమీప ఇళ్ల వారిని దీనిపై ఆరా తీశారు. అలాగే గ్రామపంచాయతీలో ఉన్నటువంటి సీసీ కెమెరాల ఫొటేజిలను పరిశీలించారు. వచ్చిన వాళ్లు గూడూరు మార్గంలో వెళ్లడంతో పోలీసులు ఆ వైపుగా విచారణ కొనసాగించారు. గూడూరులో సైతం మరోసారి సీసీ పుటేజిలు పరిశీలించగా మహబూబాబాద్ జిల్లా కేంద్రం వైపు వెళ్లినట్లు తెలియడంతో పోలీసులు వెనుదిరిగారు. కాగా నాగరాజును టాస్క్‌ఫోర్సు పోలీసులు అదుపులోకి తీసుకొని ఖమ్మం జిల్లా కేంద్రానికి తరళించినట్లు తెలుస్తోంది. టాస్క్‌ఫోర్సు పోలీసులు తీసుకెళ్లేందుకు భలమైన కారణాలు ఏమిటనేది తెలియాల్సి ఉంది. వచ్చిన పోలీసులు స్థానిక పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. ప్రస్తుతం సదరు వ్యక్తి వారి అదుపులో క్షేమంగా ఉన్నట్లు బంధువులు పేర్కొన్నారు.

# ఇసుక రీచ్‌లు సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, అక్టోబర్ 16, ప్రభాతవార్త :**

ఇసుక రీచ్‌లు సమర్థవంతంగా నిర వ్రహించాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్షా సమావేశం మైనింగ్ ఏడి సంబంధిత శాఖ అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేబిల్ సూచనల ప్రకారం సమయపాలన పాటించాలని, ఇసుక లారీ ఓవర్ లోడ్ అరికట్టుటకు, రాత్రివేళ వాహనాలు రోడ్డు పక్కన పార్కింగ్ వలన యాక్సిడెంట్స్ నియంత్రణ కోసం లారీ ఓనర్స్‌తో అవగాహన సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం నుండి వచ్చే లారీలు కూడా రాత్రి ఏడు గంటల వరకు ములుగు జిల్లా బార్డర్ దాటే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక సొసైటీ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇసుక సొసైటీల ద్వారా గిరిజనులకు ఆదాయం చేకూరాలని అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వై. వి గణేష్ పిఓటిఎస్ఎండిసి ఎల్లయ్య, డిపిఓ వెంకయ్య, డి.డి గ్రౌండ్ వాటర్ శ్రీనివాస రావు, మైనింగ్ ఏడి రామాచారి, డిసిఓ సర్ధార్ సింగ్, డిఐఓ బాబురావు పాల్గొన్నారు.

# భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వాలి

**దుగ్గొండి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

బాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ తెలుగు పండిట్ జిల్లా అద్యక్షులు కక్కెర్ల రమేష్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గత పాలకులు పండితులకు ఎలాంటి ప్రోమోషన్ అగ్రిడేషన్ ఇవ్వలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పండితుల పక్షాన జీవోలు చేసినప్పటికి ఆచారణకు నోచుకోలేదన్నారు. తెలుగు పండితులు అప్‌గ్రేడ్ చేయబడిన పోస్టులన్ని పండితులకే ఇవ్వాలన్నారు.